# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :94 | మంగళవారం 04 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-


### ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేసిన

# అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి

- "తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కుదేలు: జీఎస్టీ వసూళ్లు దారుణంగా పడిపోయాయని కేటీఆర్ ఆరోపణ"
- "కేసీఆర్ స్వర్ణయుగం నుంచి రేవంత్ చీకటి చరిత్ర వరకు
- కేంద్ర నివేదిక ప్రకారం అట్టడుగున తెలంగాణ: జీఎస్టీ వృద్ధి కేవలం 1% మాత్రమే"
- సీఎం వైఫల్యంతో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి
- కొవిడ్ తర్వాత మొట్టమొదటిసారి తెలంగాణ జీఎస్టీ వృద్ధి అత్యల్ప స్థాయికి"
- బీఆర్ఎస్ పాలనలో రాకెట్ వేగంతో పెరిగిన ఆదాయం, కాంగ్రెస్ హయాంలో మందగింపు"
- శ్రీశైలం ఎడమగట్టు ప్రమాదంపై బీఆర్ఎస్-కాంగ్రెస్ పరస్పర ఆరోపణలు"
- డ్యామేజ్ కంట్రోల్ కుట్రలు తెలంగాణలో సాగవు: కేటీఆర్ హితవు"



రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు పడిపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని ఏడాది క్రితం చెప్పిన మాట ఇవాళ అక్షరాలా నిజమైందన్నారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని ధ్వజమెత్తారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు, ఇప్పుడు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటన్నారు.

చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థికరంగంలో ఈ విధ్వంసమని విమర్శించారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం తలెత్తిందని చెప్పారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే, రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి ముఖ్యమంత్రి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

2 లో

# కృష్ణా జలాల్ని

## ఏపీ అక్రమంగా వాడుకుంటోంది : సీఎం రేవంత్



కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ తో సీఎం రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్. నీటి కేటాయింపులు..ప్రాజెక్టులకు నిధులపై ప్రధానంగా చర్చించామని చెప్పారు.

కృష్ణాజలాల్ని ఏపీ అక్రమంగా వాడుకుంటోందన్నారు. దీనిపై జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ను కోరినట్లు చెప్పారు. ఏపీ కృష్ణా నీటిని అక్రమంగా తరలించుకపోతుందన్నారు. కృష్ణా డెల్టా స్థిరీకరణ చేసుకుని ఎక్కువ నీటిని వాడుకుంటోందన్నారు. గోదావరి ప్రాజెక్టుపై ఏపీ నిర్మిస్తోన్న బనకచర్లపై అభ్యంతరం చెప్పామన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో గోదావరిలో కూడా ఇదే తరహా సమస్య వస్తుందన్నారు రేవంత్ రెడ్డి. నికర జలాల కేటాయింపు తర్వాతే ఏదైనా ప్రాజెక్టకు అనుమతివ్వాలన్నారు రేవంత్.

2 లో

# రాజస్థాన్‌తో సింగరేణి భారీ ఒప్పందం




2 లో

తెలంగాణ ప్రభుత్వ చొరవతో సింగరేణి వ్యాపార విస్తరణలో మరో ముందడుగు పడింది. రాజస్థాన్ తో 3,100 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టులపై సింగరేణి చరిత్రాత్మక ఒప్పందం జరిగింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్ సమక్షంలో ఎంఓయూ చేసుకున్నారు. తెలంగాణ సర్కార్? రాజస్థాన్ విద్యుత్ శాఖ అనుబంధ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయనుంది.

## సీఎం రేవంత్ రెడ్డికి

# ఎమ్మెల్సీ కవిత డెడ్ లైన్..



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డెడ్ లైన్ పెట్టారు. మార్చి 8న మహిళా దినోత్సవం వరకే రేవంత్ రెడ్డికి డెడ్ లైన్ అని.. అప్పటివరకు.. మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయకపోతే.. ఉద్యమాన్ని మొదలుపెట్టనున్నట్టు హెచ్చరించారు. మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడబిడ్డల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని కవిత గుర్తుచేశారు.

2 లో



## రెండో రాజధానిగా హైదరాబాద్‌ను ఒప్పుకునేది లేదు : కోదండరాం

రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఒప్పుకునేది లేదన్నారు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం. హైదరాబాద్ ను రెండో రాజధానిగా చేస్తే ఢిల్లి పరిస్థితి రావొచ్చు.. అందుకే రెండో రాజధానికి వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు కోదండరాం. సుప్రీం కోర్టు బెంచ్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలి..పార్లమెంట్ ఒక సెషన్ సమావేశాలు ఇక్కడి పెట్టాలని అన్నారు.

2 లో

# అక్రమాలకు గేట్లు ఓపెన్



3

పెరుగుతున్న ఆదాయ అంతరాన్ని పూడ్చుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ క్రమంలో తప్పుల మీద తప్పులు చేస్తోంది. ఎల్ఆర్ఎస్ అంటే.. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను సరైన ఫీల్డ్ వెరిఫికేషన్ లేకుండానే క్లియర్ చేయడానికి.. ఒక అనాలోచిత నిర్ణయం తీసుకుంది.

ప్రతి లేఅవుట్‌లో ర్యాండమ్‌గా కనీసం 10 శాతం దరఖాస్తులకు తనిఖీ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే.. సిబ్బంది కొరతతో పాటు తక్కువ సమయంలో వెరిఫికేషన్ చేయడం అంత ఈజీ కాదంటున్నారు అధికారులు. అంతేకాకుండా.. ఇది పెద్ద ఎత్తున భూ మోసానికి దారితీసే అవకాశమున్నట్లు కూడా తెలుస్తోంది. రెవెన్యూ టార్గెట్‌ను రీచ్ అయ్యేందుకే తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి స్కీమ్ ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వార్షిక ఆదాయం రూ. 2.21 లక్షల కోట్లుగా టార్గెట్ పెట్టుకుంది ప్రభుత్వం. అయితే.. జనవరి ఎండింగ్ నాటికి కేవలం 56 శాతానికి మాత్రమే ఇది చేరుకుంది. అంటే టార్గెట్ రీచ్ కావడానికి 44 శాతం ఆదాయం రావాల్సి ఉంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తో సహా తొందరగా పరిష్కారమయ్యే పథకాల ద్వారా నిధులను సమకూర్చుకోవాలని ప్రయత్నిస్తోంది.

### మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే..

# ఏపీ ప్రాజెక్టులను అంగీకరిస్తాం

**: మంత్రి ఉత్తమ్**




కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కృష్ణా బేసిన్‌లో ఏపీ ప్రభుత్వం ఎక్కువ నీటిని తీసుకుంటోందని.. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన జలాలకంటే ఎక్కువగా వాడుకుంటోందన్నారు. సోమవారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్?తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కృష్ణా జలాలు, పలు ప్రాజెక్టులకు అనుమతులపై కేంద్రమంత్రితో చర్చించారు. ఈ భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు.

కృష్ణా జలాల్లో ఏపీకి కేటాయించిన దానికంటే ఎక్కువ నీరు తీసుకోకుండా అడ్డుకోవాలని కేంద్రానికి చెప్పామని.. తప్పుని సరిగా జోక్యం చేసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. అలాగే.. ఏపీ ప్రభుత్వం చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరం వ్యక్తం చేశామని తెలిపారు. గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదని.. మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెపుతోందని ప్రశ్నించారు.

2 లో

## నేటిమాట

ఈ ప్రపంచం మనిషి అవసరాలను తీర్చగలదు కానీ కోర్కెలను ఎప్పటికి తీర్చలేదు



\- గాంధీజీ

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై హైకోర్టులో పిల్..




2 లో

# శాసనమండలిలో మంత్రి వర్సెస్ మాజీ మంత్రి



2 లో

శాసనమండలిలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వర్సెస్ మాజీ మంత్రి, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను నాశనం చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు తీసుకువచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు. గాలి వచ్చినా గాలి రాకపోయినా తాను ప్రజా జీవితంలోనే ఉన్నానని అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చ పెట్టాలని బొత్స సత్యనారాయణ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే, మంత్రి అయ్యావ్... ఇంకా ఏం లేదు అవ్వడానికి అని అచ్చెన్నాయుడును ఉద్దేశించి బొత్స సత్యనారాయణ విమర్శించారు.

# తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేది కిషన్ రెడ్డినే

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



2 లో

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ అభివృద్ధిని కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఫైరయ్యారు. ప్రాజెక్టులు, నిధులు రాకుండా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి తీరును ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని.. అభివృద్ధిలో బీజేపీ నేతలు భాగస్వామ్యం కావాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కవిత డెడ్ లైన్..

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల సాధనకై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తల నుంచి 10 వేల పోస్టుల కార్డులు సేకరించారు. మహిళల నుంచి సేకరించిన ఆ పోస్టు కార్డులను సీఎం రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కవిత.. హామీల అమలుపై మహిళా దినోత్సవం (మార్చి 8) లోపు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయకపోతే.. 10 వేల మంది మహిళలు 10 వేల గ్రామాల్లోకి వెళ్తారని.. లక్షలాది పోస్టు కార్డులు తయారు చేసి డైరెక్టుగా సోనియా గాంధీకే పంపిస్తామని కవిత హెచ్చరించారు.

మహిళల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని కవిత అసహనం వ్యక్తం చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని తెలిపారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. వరంగల్ ఎయిర్‌పోర్టుకు రాణి రుద్రమాదేవి పేరు పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో తాము కూడా కేంద్రానికి లేఖ రాస్తామని చెప్పుకొచ్చారు.

మరోవైపు.. తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు.. ఆయన ప్రారంభించిన పెట్రోల్ బంకులకు ఏమాత్రం పోలిక లేదని కవిత ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్ప.. పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే కార్యక్రమాన్ని వెంటనే మొదలుపెట్టాలని డిమాండ్ చేసిన కవిత.. అప్పుడే ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని కూడా వెంటనే అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## ఆలస్యం చేయకండి.. అత్యవసరంగా పిల్లల్ని కనండి : తమిళ ప్రజలకు సీఎం స్టాలిన్ కీలక విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పిలుపు కాగా, గతంలోనూ స్టాలిన్ ఇలాంటి విజ్ఞప్తే చేశారు. రాష్ట్ర ప్రజలు ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 16 రకాల సంపదలకు బదులుగా 16 మంది పిల్లలను కనాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. పరిమితంగా పిల్లలను కని సంపదతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టామన్నారు. దీని కారణంగా రానున్న కాలంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్‌సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.

అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం

దక్షిణాది రాష్ట్రాల్లో డీలిమిటేషన్ సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్?ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం భావిస్తోంది. కేంద్రం అనుసరించబోతున్న ఈ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం భారీగా లాభపడతాయని ఐదు రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు మండిపడుతున్నారు.

# కృష్ణా జలాల్నిఏపీ అక్రమంగా వాడుకుంటోంది: సీఎం రేవంత్

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. డిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ తో సీఎం రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్. నీటి కేటాయింపులు..ప్రాజెక్టులకు నిధులపై ప్రధానంగా చర్చించామని చెప్పారు.

కృష్ణాజలాల్ని ఏపీ అక్రమంగా వాడుకుంటోందన్నారు. దీనిపై జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ను కోరినట్లు చెప్పారు. ఏపీ కృష్ణా నీటిని అక్రమంగా తరలించుకపోతుందన్నారు. కృష్ణా డెల్టా స్థిరీకరణ చేసుకుని ఎక్కువ నీటిని వాడుకుంటోందన్నారు. గోదావరి ప్రాజెక్టుపై ఏపీ నిర్మిస్తోన్న బనకచర్లపై అభ్యంతరం చెప్పామన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో గోదావరిలో కూడా ఇదే తరహా సమస్య వస్తుందన్నారు రేవంత్ రెడ్డి. నికర జలాల కేటాయింపు తర్వాతే ఏదైనా ప్రాజెక్టకు అనుమతివ్వాలన్నారు రేవంత్.

మేం నికర జలాలపై సమ్మక సారక్క ప్రాజెక్టు, సీతారామ తదితర ప్రాజెక్టులు కడుతున్నాం. మా శాశ్వత కేటాయింపుల్లోని ప్రాజెక్టులపై ఏపీ ఎందుకు అభ్యంతరం చెబుతోంది?. గోదావరి వరద జలాలపై కట్టే ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలంటే ముందుగా నికర జలాల ప్రాజెక్టుల లెక్క తేల్చాల్సిందే. సముద్రంలో వృధాగా కలిసే వరద జలాలను కృష్ణా బేసిన్‌కు తరలిస్తామని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. అలాంటప్పుడు నికర జలాలపై ఉన్న మా ప్రాజెక్టులకు ఎందుకు అభ్యతరం చెబుతోంది. వరద జలాలపై కట్టిన ఆయకట్టును స్థిరీకరిస్తే ఆ మేరకు నీటి కేటాయింపులు జరుపుతామంటున్నారు. కృష్ణా జలాలపై కూడా అదే పరిస్థితి ఏర్పడింది.

ఆయకట్టు లెక్కల ప్రకారమే తెలంగాణకు తాత్కాలిక వాటా తగ్గింది. కృష్ణా డెల్టాలో ఆయకట్టు స్థిరీకరించడం వల్ల 811 టీఎంసీల ఉమ్మడి వాటాలో 512 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ వినియోగించుకుంటోంది. తెలంగాణ కేవలం 299 టీఎంసీలు మాత్రమే వినియోగించుకుంటోంది. ఇందుకు ప్రధాన కారణం తెలంగాణ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం, ఏపీలో పూర్తయిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించడం వల్లనే. కృష్ణా నదిలో తలెత్తిన పరిస్థితి గోదావరి విషయంలో జరగకూడదు. నికర జలాలపై మా ప్రాజెక్టులు పూర్తయిన తర్వాతనే వరద జలాలపై నిర్మించే ప్రాజెక్టుల సంగతి చూడండి అని రేవంత్ అన్నారు. కృష్ణా నది జలాలను ఏపీ అక్రమంగా తీసుకెళ్తన్నవిషయాన్ని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కు ఫిర్యాదు చేశామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పాలమూరు రంగారెడ్డి,సీతారామ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరామన్నారు. ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరాం.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సానుకూలంగా స్పందించారని చెప్పారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై పిల్..

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై తెలంగాణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. టన్నెల్‌లో చిక్కుకున్న వాళ్లను సురక్షితంగా బయటకు తీసుకురావాలంటూ పిల్ దాఖలు చేశారు. నేషనల్ యూనియన్ ఫర్ మైగ్రెంట్ వర్కర్స్ ఈ పిల్ దాఖలు చేసింది. ఘటన జరిగి 10 రోజులైనా కార్మికుల ఆచూకీ లేదని పిటిషనర్ పేర్కొన్నారు. కాగా.. కేసులో ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. టన్నెల్ సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి రెస్క్యూ టీం, ఎన్డీఆర్ఎఫ్ పాల్గొన్నాయని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని ఏజీ వెల్లడించారు. సహాయక చర్యలు ప్రభుత్వం సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. ఈ క్రమంలో.. ఏజీ వివరాలను హైకోర్టు నమోదు చేసింది. ప్రజాప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణను ముగించింది.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పని సమయంలో సంభవించిన ఘోర ప్రమాదం ఇంకా అందరినీ కలిచివేస్తోంది. ఈ ప్రమాదంలో టన్నెల్ లోపల 8 మంది కార్మికులు చిక్కుకుపోయారు. నీటి ముంపు, టన్నెల్ కూలిన కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అప్పటి నుంచి ఈ ఘటనకు సంబంధించిన రక్షణ చర్యలు విరామం లేకుండా జరుగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్ (NDRF), SDRF, రెస్క్యూ టీమ్స్, పోలీసు విభాగం, ఫోరెన్సిక్, వైద్య బృందాలు శ్రమిస్తున్నాయి. కాగా.. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ టన్నెల్లో ప్రమాదం జరిగిన ఏడు రోజుల తర్వాత కార్మికుల మృతదేహాలను రెస్క్యూ టీం గుర్తించింది. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన ఐదు మృతదేహాలను గుర్తించారు. మిగతా ముగ్గురి మృతదేహాల కోసం రెస్క్యూ టీం గాలిస్తున్నారు.

## రెండో రాజధానిగా హైదరాబాద్ ను ఒప్పుకునేది లేదు: కోదండరాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో మాట్లాడిన కోదండరాం.. విదేశీ కంపెనీలు వస్తే ఒక్క గుజరాత్, మహారాష్ట్రలకే కాకుండా అన్ని రాష్ట్రాలకు రావాలి. కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాలి. ఉత్తర భారత్ తో పోలిస్తే .. దక్షిణ భారత్ లో జనాభా తక్కువ. జనాభా ఆధారంగా నియోజక వర్గాల పునర్ వ్యవస్థీకరణ చేయనున్నారు. దీని వల్ల పార్లమెంట్ లో ఉత్తర భారత్ నుంచి ప్రాతినిధ్యం పెరిగి... దక్షిణ భారత్ ప్రభావం తగ్గుతుంది. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిటి ప్రతిపాదనల్లో లోపాలు ఉన్నాయని అంబేద్కర్ చెప్పారు. ఒక భాష మాట్లాడే వాళ్ళు ఒక రాష్ట్రంలో ఉండాలి.. కానీ ఒక భాష మాట్లాడే వాళ్ళందరినీ తెచ్చి ఒక రాష్ట్రంగా చేస్తామంటే సరికాదు. దక్షిణ భారత్ నుంచి డిల్లీకి వెళ్ళాలంటే చాలా కష్టం. దక్షిణ భారత్ ను పట్టించుకోవడం లేదని అంబేద్కర్ చెప్పారు. ఇప్పుడు ఇదే పరిస్థితి దేశంలో కనిపిస్తోంది.

జలాశయాలను కేంద్రం కంట్రోల్ చేస్తోంది. ఆర్థిక వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకున్నారు. దక్షిణ భారత్ లోని రాష్ట్రాలకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. కేంద్రం తనకు కావాల్సిన వాళ్లకు అన్ని వడ్డిస్తూ మనల్ని మాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను దక్షిణాదిలో ఏర్పాటు చేయాలని అంబేద్కర్ చెప్పారు. బలవంతంగా హిందీ రుద్దడంపై హిందియేతర రాష్ట్రాలు అభ్యంతరం తెలుపుతున్నాయి. కేంద్రం అధికారం ఉందని బలవంతంగా హిందీనీ రుద్దే అవసరం లేదు. అన్ని రాష్ట్రాలకు సమాన అవకాశాలు, న్యాయమైన వాటాలు దక్కాలి అని కోదండరాం అన్నారు.

# రాజస్థాన్‌తో సింగరేణి భారీ ఒప్పందం

తెలంగాణ ప్రభుత్వ చొరవతో సింగరేణి వ్యాపార విస్తరణలో మరో ముందడుగు పడింది. రాజస్థాన్ తో 3,100 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్టులపై సింగరేణి చరిత్రాత్మక ఒప్పందం జరిగింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్ సమక్షంలో ఎంఓయూ చేసుకున్నారు. తెలంగాణ సర్కార్? రాజస్థాన్ విద్యుత్ శాఖ అనుబంధ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేయనుంది.

1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్, రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పాదనకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో సింగరేణి ఆర్థిక పరిపుష్టికి అతి పెద్ద అవకాశం లభించనుంది. మొత్తం వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26 శాతం రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ కు వాటా ఇవ్వనుంది.

తొలిసారిగా ఇతర రాష్ట్రాల్లో అతి పెద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు లభించింది. డిప్యూటీ సీఎం భట్టి వెంట ఎనర్జీ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్ ఉన్నారు.

# మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే.. ఏపీ ప్రాజెక్టులను అంగీకరిస్తాం: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

కృష్ణా, గోదావరి జలాల్లో మాకు కేటాయింపులు జరిగిన తర్వాతే వాళ్ల ప్రాజెక్టులను అంగీకరిస్తామని తేల్చి చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి డీపీఆర్ ఏపీ ప్రభుత్వం ఇవ్వలేదని కేంద్రమంత్రి చెప్పారనన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేటాయింపుల పెంపుపైనా మంత్రితో చర్చించామని తెలిపారు. అలాగే.. పాలమూరు రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టులకు కేంద్రాన్ని నిధులు ఇవ్వాలని అడిగామన్నారు.

మొత్తం ఐదు ప్రాజెక్ట్?లకు నిధులు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏపీ, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టులపై టెలిమెట్రీలను త్వరగా ఏర్పాటు చేయాలని అడిగాం.. టెలిమెట్రీల ఏర్పాటుకు అవసరమైతే ఏపీ వాటా భరిస్తామని చెప్పామని పేర్కొన్నారు. దీంతో పాటుగా కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇవ్వాలని కోరామని చెప్పారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు త్వరగా ఇస్తే.. బ్యారేజ్ కుంగడానికి బాధ్యులైన వారిపై మేం చర్యలు చేపడతామని అన్నారు.

# సీఎం మార్పు తథ్యం..

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇన్‌చార్జీ మారిందంటే ఇంకా మారేది సీఎం రేవంత్ రెడ్డేనని ఆయన స్పష్టం చేశారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 'మిషన్ సీఎం చేంజ్' టాస్క్‌ను మీనాక్షి నటరాజన్‌కు అప్పగించారని తెలిపారు. అయితే గతంలో తాను ఇదే విషయాన్ని స్పష్టం చేశానని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి డిసెంబర్‌లోపు ముఖ్యమంత్రి మార్పు తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. కుంభకోణాలతోపాటు ఇతర ట్యాక్స్‌లపై కాంగ్రెస్ పార్టీలో కథలు, కథలుగా చెప్పుకొంటున్నారన్నారు. అయితే కేబినెట్‌లో కలహాలు నడుస్తున్నాయని తెలిపారు.

ఆడబిడ్డల ఆశీర్వాదం అంటే తెలంగాణ ఆడబిడ్డలు కాదని.. ఢిల్లీ ఆడబిడ్డ మీనాక్షి నటరాజన్ చేతిలో తన భవిష్యత్తు ఉందని రేవంత్ రెడ్డి చెప్పకనే చెప్పారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు. సీఎం మార్పుపై గ్రౌండ్ ప్రిపేర్ చేయడానికి మీనాక్షి నటరాజన్ తెలంగాణకు వచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మార్చి కేబినెట్‌లోని ఓ నేతలకు ఆ బాధ్యతను అప్పగిస్తారని వివరించారు. మొన్నటి వరకు కన్వర్టెడ్ బీసీ అన్నారని ఆయన గుర్తు చేశారు

ఇక సీఎం రేవంత్ రెడ్డి నరం లేని నాలుక ... ఎప్పుడు ఏమైనా మాట్లాడుతాడంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారుతో పాటు కేబినెట్‌సైతం గాడి తప్పిందని విమర్శించారు. మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నారన్నారు. రాజు.. సామంత రాజు తరహాలో వ్యవహరిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఒక్క మంత్రి సైతం తనను లెక్క చేయడం లేదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పుకున్నారని గుర్తు చేశారు.

ఫిబ్రవరి 17వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాడని... దాదాపు ఆరేడు నెలల తర్వాత పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని



వివరించారు. ఆ తర్వాత బయటకు వచ్చి ఎవరో తన కుర్చీపై కన్నేశారని చెప్పడమంటే.. రాహుల్ గాంధీ ఎలాంటి ఇండికేషన్ ఇచ్చారో అర్థమవుతుందన్నారు. కొందరు మంత్రులు తన సీఎం కుర్చీపై కన్నేశారని.. కేబినెట్ మంత్రులు తన మాట వినడం లేదన్నారు. సీఎంను పని చేయనీయకుండా, ఆయన కుర్చీపై కన్నేసిందెవరని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు.

భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు.. ఈ కుర్చీపై కన్నేశారా? అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే సీఎం రేవంత్ రెడ్డికి వారు సహకరించడం లేదా? అని సందేహం వ్యక్తం చేశారు. వీరి మధ్య మూటల పంచాయితితోనేనా లేక మరేదైనా కారణముందా? అని ప్రశ్నించారు. ఆ క్రమంలోనే సీఎంను ఎస్ఎల్బీసీ వద్దకు రానీయ లేదన్నారు. తాము వెళ్లి స్టేట్‌మెంట్ ఇస్తే.. ఆ తర్వాత 8 రోజులకు దుర్ఘటన చోటు చేసుకున్న ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారన్నారు.

సీఎంకు ఎక్కడికక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెక్ పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎప్పటి సమాచారాన్ని అప్పుడు ఢిల్లీకి చేరవేస్తున్నది ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆ పార్టీ నేతలే అనుకుంటున్నారన్నారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీలో అపాయింట్‌మెంట్ దొరకకుండా చేస్తున్నది సైతం ఉత్తమ్ కుమార్ రెడ్డేనని ఆ పార్టీ నేతలే చెబుతున్నారని గుర్తు చేశారు.

తెలంగాణలో పార్టీ ఇన్‌ఛార్జీని మార్చడంలో ప్రధాన భూమిక, మాస్టర్ ప్లాన్ అంతా ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డితో గిఫ్టులు తీసుకొని సపోర్ట్ చేస్తుందని ఓ చర్చ సైతం పార్టీలో సాగుతోందన్నారు.

# తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేది కిషన్ రెడ్డినే - టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో కొంత మంది కావాలనే అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఎప్పుడూ రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విషం చిమ్ముతున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధికి అడ్డుకోకుండా.. తగిన సూచనలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని.. ఆ తర్వాత రాష్ట్ర అభివృద్ధి, ప్రజలే తమకు ముఖ్యమని అన్నారు. ముఖ్యంగా ఈ రెండు పార్టీల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అడ్డంకిగా మారారని వ్యాఖ్యానించారు. ఈ విషయానికి సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా మెట్రో సెకండ్ ఫేజ్ పనులు ఆలస్యం అవుతాన్నాయని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

మరోవైపు భాగ్యనగరానికి కీలకమైన మూసీ నది ప్రక్షాళనకు అడ్డు పడడానికి కారణం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని.. కులగణనకు బీజేపీ తీవ్ర వ్యతిరేకంగా ఉందన్నారు. బీసీ కులగణన చేపట్టవద్దని ఆ పార్టీ సుప్రీంకోర్టులో అఫిడవిట్ ఇచ్చిన విషయం నిజమా.. కాదా..? చెప్పాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కులు అసలు బీజేపీ లేనే లేదని తీవ్ర స్థాయిలో మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఒక వేళ బీజేపీకి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బీసీలపై చిత్త శుద్ధి కనుక ఉంటే.. దేశ వ్యాప్త సర్వే చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకురావాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఛాలెంజ్ చేశారు.

## ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేసిన అసమర్థ సీఎం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక వృద్ధిలో అట్టడుగున తెలంగాణ!

రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఆగిపోతున్నది. బీఆర్ఎస్ హయాంలో రాకెట్ వేగంతో పెరిగిన రాష్ట్ర ఆదాయం.. కాంగ్రెస్ హయాంలో మందగించింది. ఇప్పటికే రెవెన్యూ రాబడుల్లో భారీ లోటు నమోదు కాగా.. తాజాగా జీఎస్టీ వసూళ్లలోనూ స్తబ్ధత నెలకొన్నది. ఈ ఏడాది ఫిబ్రవరి జీఎస్టీ వసూళ్లకు సంబంధించి కేంద్రప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. ఈ నివేదిక ప్రకారం.. ఫిబ్రవరిలో రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు రూ.5,280 కోట్లుగా నమోదయ్యాయి. నిరుడు ఫిబ్రవరితో పోల్చితే ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. తద్వారా దేశంలోనే అత్యల్ప వృద్ధిరేటు నమోదు చేసిన రాష్ట్రంగా తెలంగాణ అట్టడుగున నిలిచింది. ఇప్పటికే రాష్ట్ర రెవెన్యూ రాబడులు పడిపోయిన సంగతి తెలిసిందే. నిరుడు ఆర్థిక సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది జనవరి నాటికి ఏకంగా రూ.13 వేల కోట్లకు పైగా రెవెన్యూ రాబడుల లోటు నమోదైంది. తాజాగా జీఎస్టీ వసూళ్ల వృద్ధి సైతం మందగించడం ఆర్థిక శాఖ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కొవిడ్ సంక్షోభం తర్వాత

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి జీఎస్టీ వసూళ్లలో వృద్ధి కనబరిచింది. ఏటికేడు వసూళు పెరిగాయి. అయితే కరోనా సంక్షోభం తలెత్తినప్పుడు మాత్రమే తొలిసారిగా మైనస్ వృద్ధి నమోదైంది. 2020లో కొవిడ్ విపత్తు కారణంగా లాక్‌డౌన్ ప్రకటించడం, వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీంతో 2021 ఫిబ్రవరి వసూళ్లలో -1 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పాలనలోనే వృద్ధిరేటు మందగించినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సర్కారు అసమర్థ, అనాలోచిత విధానాలు, అసంబద్ధ నిర్ణయాలతోనే ఈ పరిస్థితి నెలకొన్నదని నిపుణులు మండిపడుతున్నారు. కీలక రంగాలన్నీ దెబ్బతినడంతో దాని ప్రభావం కొనుగోళ్లపై పడి జీఎస్టీ వృద్ధి స్తంభించిందని చెప్తున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణ వంటి వాటితో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్నదని, పెట్టుబడి సాయం అందించక, సరైన సమయంలో పంట కొనుగోళ్లు చేయక వ్యవసాయ రంగం సంక్షోభం వైపు అడుగులు వేస్తున్నదని అంటున్నారు. ఆర్డర్లు లేక చేనేత రంగం విలవిల్లాడుతున్నదని చెబుతున్నారు. పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధిరేటు నమోదు కావడం లేదని, పరిశ్రమలు వెళ్లిపోతున్న పరిస్థితి ఉన్నదని పేర్కొంటున్నారు. ఇలా కీలక రంగాలన్నీ దెబ్బతింటుండటంతో దేశంలోనే అతి తక్కువ జీఎస్టీ వసూళ్ల వృద్ధితో రాష్ట్రం అట్టడుగున నిలిచిందని చెప్తున్నారు.

కేంద్ర నివేదిక ప్రకారం..

నిరుటితో పోల్చితే ఈ ఏడాది ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో సగటు వృద్ధిరేటు 10 శాతంగా నమోదైంది.

త్రిపుర (21%) హర్యానా (20%),మధ్యప్రదేశ్ (15%) టాప్‌లో నిలిచాయి.

కేవలం ఒక్క శాతం వృద్ధితో తెలంగాణ,అరుణాచల్‌ప్రదేశ్ అట్టడుగున నిలిచాయి.

పొరుగున ఉన్న ఏపీ 4% వృద్ధి సాధించగా.. కర్ణాటక 10 %, మహారాష్ట్ర 13 %,ఛత్తీస్‌గఢ్ 7 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## శాసనమండలిలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వర్సెస్ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ

మొదటి పేజీ తరువాయి

2014 నుంచి 2019 మధ్యలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద పేదలకు ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇచ్చిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఇళ్లు కూడా కట్టలేదని మండిపడ్డారు. కట్టిన ఇళ్లకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని చెప్పారు. జగనన్న కాలనీలు అన్నారు.. దాని గురించి తాను ఏమీ మాట్లాడాల్సిన పనిలేదు.. ఏం జరిగిందో అందరికీ తెలుసునని అన్నారు. కేంద్రం డబ్బులతోనే కథ నడిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. తాము పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. వైసీపీ హయాంలో ఎంత ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు.మిర్చి రైతులపై వైసీపీ సభ్యులు మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఏపీ అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై సోమవారం చర్చ ప్రారంభమైంది. వివిధ కేటాయింపులు, సంక్షేమానికి నిధుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. వైసీపీ హయాంలో గుంటూరు మిర్చి యార్డు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుంటూరు మిర్చి యార్డులో జరిగిన అవినీతిపై విచారణ చేశామని అన్నారు. మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు, తాను సమీక్ష చేశానని అన్నారు. మిర్చి రైతులకు లాభం రావాలని 5 గంటలసేపు సీఎం చంద్రబాబు చర్చించారు. మిర్చి ధరలపై ఎగుమతిదారులు, మిర్చి రైతులతో సీఎం చంద్రబాబు చర్చించారని అన్నారు. మిర్చి రైతులకు లాభం రావాలని కేంద్ర వ్యవసాయమంత్రితో సీఎం చంద్రబాబు మాట్లాడారని గుర్తుచేశారు. మార్కెట్?లో మిర్చికి రూ.11,500 ఉంటే రూ.7,500కే కొనాలని వైసీపీ జీవో ఇచ్చిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

బిల్లులు ఇవ్వలేదనడం అవాస్తవం: బొత్స సత్యనారాయణ

2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో ఇళ్లు కట్టిన వారికి వైసీపీ ప్రభుత్వ హయంలో బిల్లులు ఇవ్వలేదని మాట్లాడటం అవాస్తవమని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ బిల్లులు ఇచ్చామని గుర్తుచేశారు. అర్హత లేకుండా ఇళ్లు కట్టుకుని బిల్లులు కావాలని పట్టుబట్టిన వారికి మాత్రమే తాము ఇవ్వలేదని చెప్పారు. కూటమి నేతలు కేవలం రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం రాజకీయ కక్ష్యలతో ఇవ్వలేదని చెప్పటం సరికాదన్నారు. వైసీపీ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ అన్నీ పథకాలు ఇచ్చిందని తెలిపారు. వైసీపీ నేతలకే పనులు, పథకాలు ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎప్పుడూ చెప్పలేదని బొత్స సత్యనారాయణ అన్నారు.రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న చంద్రబాబు గత ప్రభుత్వ పథకాలపై చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ చెప్పారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి చంద్రబాబు మాట్లాడిన మాటలకు సిగ్గుపడాలన్నారు. లబ్ధిదారులకు పార్టీలు అంట గడతారా అని ప్రశ్నించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు ఇవ్వాల్సిన భాధ్యత కూటమి ప్రభుత్వానికి ఉందని బొత్స సత్యనారాయణ తెలిపారు. ప్రమాణం చేసి పదవులు తీసుకున్న వ్యక్తులు ఇలాంటి మాటలు మాట్లాడతారా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. కేవలం వైసీపీ కార్యకర్తలకు ప్రభుత్వ పథకాలు ఇవ్వమనటానికి ఇదేమైనా టీడీపీ సొంత ఆస్తా అని నిలదీశారు. తమ ప్రభుత్వంలో గత ఐదేళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు ఇచ్చామని బొత్స సత్యనారాయణ గుర్తుచేశారు. అనంతరం మిర్చి రైతుల సమస్యలపై కౌన్సిల్‌లో వాయిదా తీర్మానాన్ని వైసీపీ ఇచ్చింది. వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. వెల్‌లోకి వెళ్లి వైసీపీ ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు.

# అక్రమాలకు గేట్లు ఓపెన్



మొదటి పేజీ తరువాయి

ఒక్క ద్వారానే రూ.3 వేల కోట్ల రూపాయలను సేకరించడమే టార్గెట్‌గా పెట్టుకుంది. మార్చి 31 నాటికి పెండింగ్‌లో ఉన్న ఐదు లక్షల దరఖాస్తుల క్లియరెన్స్‌ను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించింది. దీంతోపాటు.. కొత్త దరఖాస్తులను కూడా ఆహ్వానిస్తోంది. ఫలితంగా.. అనధికార లేఅవుట్‌లలో ప్లాట్‌లను కొనుగోలు చేసిన చాలా మందికి ఈ చర్య పెద్ద ఉపశమనాన్నే కలిగించింది. కానీ దాన్ని అమలు చేస్తున్న తీరు మాత్రం తీవ్ర ఆందోళనలను రేకెత్తిస్తోందని అంటున్నారు ప్రజలు.

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2020లో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ఆహ్వానించింది. అప్పుడు దాదాపు 25 లక్షల ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు వచ్చాయి. సుమారు తొమ్మిది లక్షల దరఖాస్తులకు వెరిఫికేషన్ పూర్తయినప్పటికీ, వాటికి అప్రూవల్ ఇవ్వలేదు ఆ నాటి సర్కార్. కానీ.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ప్రక్రియను వీలైనంత త్వరంగా ముగించేందుకు ప్రయత్నిస్తోంది. గతంలో దాదాపు ఐదు లక్షల దరఖాస్తులకు అవసరమైన వెరిఫికేషన్ ప్రక్రియ లేకుండానే దరఖాస్తులను క్లియర్ చేయాలని చూస్తోంది. వాటితో పాటు.. కొత్త దరఖాస్తులను కూడా అంగీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గతంలో, అధికారులు ఫీల్డ్‌ను విజిట్ చేసిన తర్వాతే ఎల్‌ఆర్‌ఎస్ అప్రూవల్ పొందే అవకాశం ఉండేది. వివాదాస్పద భూములు, రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్స్, సెన్సెటివ్ జోన్‌లలో ప్లాట్లను రెగ్యులరైజ్ చేయకుండా నివారించే అవకాశం ఉండేది. కానీ.. ఇప్పుడు ప్రభుత్వం మాత్రం.. పది శాతం ప్లాట్లను.. అది కూడా.. ర్యాండమ్ పద్ధతిలో వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించడం వివాదాస్పదంగా మారింది. దీని వల్ల వివాదాస్పద ప్లాట్లు కూడా రెగ్యులరైజ్ అయ్యే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు.

అటు.. ఈ నెల 3 నుంచి ఈ ప్రక్రియను మొదలుపెట్టి.. 31లోపు దాదాపు రూ.3వేల కోట్లు సమీకరించాలని అధికారులకు టార్గెట్ విధించింది ప్రభుత్వం. కానీ.. అందుకు తగిన సిబ్బంది లేకపోవడంతో ప్రభుత్వం నిర్ణయించిన పది శాతం వెరిఫికేషన్‌ను కూడా పూర్తి చేయడం పెద్ద సవాలే అంటున్నారు అధికారులు. అయితే.. ఇండైరెక్ట్‌గా సవాళ్లు ఉన్న మాట నిజమే అని అంగీకరిస్తూనే.. వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ.

మొత్తానికి రాష్ట్రంలో భూ మోసాలకు కాంగ్రెస్ గేట్లు తెరిచినట్లుగా అర్థమవుతోంది. తూతూ మంత్రంగా కొన్ని నిబంధనలు పెట్టి.. ఆర్డర్స్ పాస్ చేసింది. ఫీజు చెల్లించిన తర్వాత.. ప్రస్తుత నిబంధనలను ఉల్లంఘిస్తే దరఖాస్తును తిరస్కరించే నిబంధనతో.. నీటి వనరులు ఉన్న ప్రాంతాలు, అసైన్డ్ భూములకు 200 మీటర్ల లోపు ఉన్న భూములను తిరస్కరించనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది.

ఇది సరిపోదన్నట్లు.. పరిస్థితిని మరింత దిగజార్చేలా.. రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ప్రీ రిజిస్ట్రేషన్ మాడ్యుల్‌ను ప్రవేశపెట్టింది ప్రభుత్వం. ఎలాంటి లింక్ డాక్యుమెంట్లు లేకుండానే రిజిస్ట్రేషన్ చేసుకునేలా తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. గత యజమానులు ఎవరు..? పర్యావరణ సమస్యలు ఏమైనా ఉన్నాయా..? అనే కనీసం ఎంక్వైరీలు కూడా లేకుండా.. అనుమతుల్లేని లేఔట్‌లను కూడా క్రమబద్ధీకరించే ప్రమాదం ఉంది. ఫలితంగా.. ప్రభుత్వమే పెద్ద ఎత్తున భూ ఆక్రమణలకు తెరలేపి.. అక్రమార్కులను పెంచి పోషించే అవకాశముందని ప్రజలు మండిపడుతున్నారు.

# ప్రేమ పేరిట వేధింపులు.

## మైనర్ బాలిక ఆత్మహత్య కేసులో తల్లి ఆవేదన.



మోత్కూర్ 03మార్చ్( క్రాంతి న్యూస్) మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అగస్త్య ఆసుపత్రి భవనంలో మైనర్ యువతి ఉరి వేసుకుని, ఆత్మహత్య చేసుకున్న ఘటనలో కొత్త మలుపు తిరిగింది. మృతురాలి తల్లి చేసిన ఆరోపణలు ఈ కేసులో కొత్త అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. సోమవారం మృతురాలి తల్లిదండ్రులు ఇస్లావత్ కృష్ణ, తల్లి దుర్గ మీడియాతో మాట్లాడారు. మృతురాలి తల్లి తండ్రుల మాట ప్రకారం, డిసెంబర్ 31న ప్రేమించిన వ్యక్తి దగ్గరికి వెళ్తానని చెప్పి, ఇంటి నుంచి వెళ్లిన కూతురు, ఇంటి నుండి వెళ్లిన మూడు రోజులకు ఫోన్ చేసి "మోత్కూరు గ్రామంలో క్షేమంగా ఉన్నాను" అని చెప్పిందని తల్లి తెలిపారు. అయితే, మూడు రోజుల క్రితం డబ్బుల కోసం వీడియో కాల్ చేసిన తన కూతురు, ఇప్పుడు ఉరివేసుకుని మృతదేహంగా మారిందని కన్నీరుమున్నీరయ్యారు. మోత్కూర్‌కు చెందిన యువకుడు ప్రేమ పేరుతో తన మైనర్ కూతుర్ని వంచించి, ఇంటి నుంచి వచ్చేలాగా ప్రేరేపించాడని తెలిపారు. అయితే, ప్రేమ పేరుతో మోసం చేసి, డబ్బుల కోసం తీవ్రంగా వేధించాడని, అదే కారణంగా ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడిందని ఆరోపించారు. ఇలాంటి బాధ, మరొక తల్లికి రాకూడదన్నారు. నా కుమార్తెకు తగిన న్యాయం జరగాలి అంటూ, తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేసి, బాధ్యులకు కఠిన శిక్ష పడే విధంగా విచారణ చేపట్టాలని, మీడియా ద్వారా ఆమె పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# కలెక్టర్‌ను

## కలిసినశ్రీనివాసాచారి.

**ఖమ్మం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ):** సోమవారం నూతనంగా ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ, ఎన్పీడీసీఎల్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇనుగుర్తి శ్రీనివాసాచారి, కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.



## మోత్కూర్ మున్సిపాలిటీలో

# మరుగుదొడ్ల కొరత

## : మహిళల ఇబ్బందులు




మోత్కూర్ 03మార్చ్ ( క్రాంతి న్యూస్ ) మున్సిపాలిటీలో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉంది. మరుగుదొడ్ల లేక మహిళలు, ప్రయాణికులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లు లేక మహిళల ఇబ్బందులపై గతంలో పలు వార్తా కథనాల ద్వారా కూడా ఈ సమస్యను బహిర్గతం చేసినప్పటికీ, అధికారుల్లో మార్పు కనిపించడం లేదు. ముఖ్యంగా పోతాయి గడ్డ, అంబేద్కర్ చౌరస్తా, ఎస్బిఐ బ్యాంక్, చెరువుకట్ట ప్రాంతాల్లో ఈ సమస్య తో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుకట్ట ప్రాంతం లో అడ్డగూడూరు, తిరుమలగిరి, తొర్రూరు పట్టణాలకు వెళ్లేందుకు ప్రధాన కూడలి. బస్సుల కోసం, వేచి ఉండే ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. గతంలో ఓ స్వచ్ఛంద సంస్థ చెరువుకట్ట, ఎమ్మార్వో కార్యాలయం, వలిగొండ, భువనగిరి రోడ్డులో మరుగుదొడ్లు నిర్మించినా, వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి వాడుకకు అసాధ్యంగా మారాయి. వాటర్ సప్లై లేకపోవడంతో సంవత్సరాలుగా మూతపడ్డాయి. ఈ ప్రాంతంలో చిరు వ్యాపారస్తులు ఎక్కువ, చిరు వ్యాపారాలు చేస్తున్న మహిళలు మరుగుదొడ్లు లేక తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గంటలతరబడి వ్యాపారం చేస్తూ, మరుగుదొడ్లు లేక అసౌకర్యానికి లోనవుతున్నామని వారు చెబుతున్నారు. ఎస్బిఐ బ్యాంకు ప్రాంతంలో బ్యాంకింగ్ లావాదేవీల కోసం వచ్చిన మహిళలు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడంతో మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కొందరు శరీరాన్ని అనుకూలించుకునేలా తాగునీటి వినియోగాన్ని తగ్గిస్తున్నారని, దీని వల్ల మూత్రసంబంధ సమస్యలు, యూరినరీ ఇన్ఫెక్షన్లు, కిడ్నీ సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. మున్సిపాలిటీలో మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన మరుగుదొడ్ల కు నీటి వసతి కల్పించి, నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో, అంబేద్కర్ చౌరస్తా లో కొత్త మరుగుదొడ్లు నిర్మించాలని ప్రయాణికులు, వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా అధికారుల వైఖరిలో మార్పు రానిదే ఈ సమస్య పరిష్కారం కాదు అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.


# రోడ్డు వెడల్పులో అవకతవకలపై తీవ్ర ఆరోపణలు



మోత్కూర్ 03మార్చ్(క్రాంతి న్యూస్)మోత్కూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి ఆరోపించారు. పార్టీలకు అతీతంగా రోడ్డు వెడల్పు చేసి, అందరికీ సమ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు 40 ఫీట్లు వెడల్పు ఉండాల్సిన రోడ్డు, కొన్నిచోట్ల 25-30 ఫీట్లకే పరిమితం కావడం వెనుక రాజకీయ లబ్ధిదారుల హస్తం ఉందని, ప్రధాన రహదారి వెంట ఉన్న వ్యాపారస్తుల వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు డబ్బులు వసూలు చేసి, వారికి అనుకూలంగా రోడ్డు వెడల్పును మార్చారని, వారు ఆరోపించారు. 40 ఫీట్ల వెడల్పుతో ఉండాల్సిన రోడ్డును కొంతవరకు మాత్రమే తగ్గించడంలో ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని అన్నారు. డాంబర్ రోడ్ పనుల్లో నాణ్యత లోపిస్తున్నా, అధికారులు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పులో అవకతవకలు జరిగినట్లయితే, మున్సిపల్ కమిషనర్ సమర్థమైన నిర్ణయం తీసుకోవాలని లేకపోతే, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. రోడ్డు వెడల్పులో కొందరి ప్రయోజనాల కోసం మాత్రమే మార్పులు చేస్తే, ఇది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుందని, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలో తక్కువ నాణ్యతతో రోడ్లు వేయడం, అధికారుల మౌనం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోందన్నారు. ఈ అంశంపై కమిషనర్ ఏరకంగా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు ఆర్థిక సాయం

మోత్కూర్ 03మార్చ్ (క్రాంతి న్యూస్)మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండాపురంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు 50,000 వేల ఆర్థిక సాయం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఆగమాటి రామ్ రెడ్డి ఇటీవల మున్సిపాలిటీ పరిధి కొండాపురం 9వ వార్డ్ ఏరియాలో మంచినీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి ఈరోజు 50,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బిట్ల బాబు, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, నీల వెంకటేష్, బీసు శ్రీనివాస్, బీసు రవి,మన్నే వెంకటేష్(శాంతి ) బీసు ప్రశాంత్,మన్నే సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**గీసుకొండ, 03 మార్చి (క్రాంతిన్యూస్ ):** గీసుకొండ గ్రామంలో అనారోగ్యంతో స్వర్గస్తులైన యాదగిరి రాజు అంత్యక్రియల ఖర్చుల సహాయార్థం, మన గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ పంపిన రూ5000 కీ.శేఎం హొటల్ శాల రాములు మనవుడు ఎన్నారై సైంటిస్ట్ డాఎం పసునూటి కళ్యాణ్ పంపిన రూ5000- మొత్తంగా రూ10,000- ల ఆర్థికసహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కర్ణకంటి రాంమూర్తి ,ముల్క సత్యనారాయణ, బోడకుంట్ల ప్రభాకర్, మహ్మద్ సోనీ, పొగాకు కుమారస్వామి,జోజుల రాఘవేందర్, యాదగిరి కుమారస్వామి, లక్ష్మణ్ గురుస్వామి, కోతి శివరాజ్, పసుల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శీన్రివాస్ రెడ్డి



**రాయపర్తి, 03 మార్చి (క్రాంతిన్యూస్ ):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, కళ్యాణ మహోత్సవ ఉత్సవాలలో భాగంగా కంఠమేహేశ్వర స్వామి పండుగ ఉత్సవాలను సోమవారం రాత్రి గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక గౌడ సంఘము వినతి మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బోనాల ర్యాలీ లో పాల్గొని బోనమ్ ఎత్తుకొని వారికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా సురేందర్ రాథోడ్ నాయక్, సంధి దేవేందర్‌రెడ్డి, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, గౌడ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం..

**-ఆలపాటి రాజాకు 50శాతానికిపైగా ఓట్లు**

**-ఏడో రౌండ్‌కు 67,252 ఓట్ల మెజారిటీ**



ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమికి విజయం దక్కింది. ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఘన విజయం సాధించారు. ఆలపాటి రాజాకు 7వ రౌండ్ ముగిసే సరికి 1,18,070 ఓట్లు వచ్చాయి. ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 2,41,873 ఓట్లు పోల్ అయ్యాయి.. వీటిలో 21,577 ఓట్లు చెల్లలేదు. అయితే 50 శాతానికి పైగా ఆలపాటి రాజా ఓట్లు సాధించడంతో గెలుపొందినట్లు ప్రకటించారు. ఏడు రౌండ్లు ముగిసే సరికి రాజాకు 67,252 ఓట్ల మెజారిటీ దక్కింది. ఏడో రౌండ్‌లో ఆలపాటికి 16,447 ఓట్లు.. పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావుకు 7,251 ఓట్లు వచ్చాయి. ఆలపాటి రాజాకు ఏడో రౌండ్‌లో 9,196 ఓట్ల ఆధిక్యం వచ్చింది.

గుంటూరులోని ఏసీ కాలేజీలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభంకాగా.. ప్రతి రౌండులోనూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఆధిక్యం కనిపించింది. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించడంతో పాటుగా 25మంది అభ్యర్థులు పోటీ చేయడంతో లెక్కింపునకు ఎక్కువ సమయం పట్టింది. ఆలపాటి రాజా విజయం సాధించినట్లు ప్రకటించినా సరే.. మంగళవారం ఉదయం 10 గంటలకు ఓట్ల లెక్కింపు పూర్తవుతుందని చెబుతున్నారు అధికారులు. పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు మాత్రమే చెప్పుకోదగ్గ ఓట్లు రాగా.. మిగిలిన వారికి ఓట్లు అంతంతమాత్రంగానే వచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆలపాటి రాజాను కూటమి పార్టీల నేతలు అభినందించారు. అయితే ఈ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావుకు వైఎస్సార్‌సీపీ పరోక్షంగా మద్దతు తెలిపినట్లు టాక్ వినిపించింది.

మరోవైపు ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో కొనసాగుతోంది. తొలి రౌండ్‌లో కూటమి అభ్యర్థి రాజశేఖర్ 10,705 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. తొలి రౌండ్‌లో పేరాబత్తుల రాజశేఖర్‌కు 16,520కు, స్వతంత్ర అభ్యర్థి దిడ్ల వీరరాఘవులకు 5,815, మరో స్వతంత్ర అభ్యర్థి జీవీ సుందర్‌కు 1,968 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్‌లో 2,416 చెల్లని ఓట్లు చెల్లలేదు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అయ్యాయి..మొత్తం 8 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నాయి.

మరోవైపు ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలిచారు. ఈ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పది మంది పోటీ చేయగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేయడంతో శ్రీనివాసులు నాయుడు గెలిచారు. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లాయి.. మొదటి నుంచి ఆధిక్యంలో కొనసాగిన పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు గెలుపొందారు.

## జనసేనలోకి మరో మాజీ ఎమ్మెల్యే..

**గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన పవన్ కళ్యాణ్..**

జనసేనలోకి మరో నేత చేరికకు రంగం సిద్ధమైంది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు జనసేనలో చేరనున్నారు. పెండెం దొరబాబు తన కుటుంబంతో కలిసి ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను సోమవారం కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను కలిసిన పెండెం దొరబాబు.. జనసేనలో చేరేందుకు ఆసక్తిని వ్యక్తం చేశారు. పెండెం దొరబాబు ప్రతిపాదనకు పవన్ కళ్యాణ్ కూడా అంగీకారం తెలిపారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ వెల్లడించింది. దీంతో త్వరలోనే పెండెం దొరబాబు జనసేన కండువా కప్పుకోనున్నారు.

పెండెం దొరబాబు రాజకీయ చరిత్రకు సంబంధించి.. బీజేపీ ద్వారా ఈయన రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1999 శాసనసభ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసిన పెండెం దొరబాబు ఓటమి పాలయ్యారు. అయితే 2004 ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన దొరబాబు.. సమీప కాంగ్రెస్ అభ్యర్థి మోహనరావుపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2009లో వై.యస్. రాజశేఖరరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ఆర్ మరణం తర్వాత వైసీపీలో చేరిన పెండెం దొరబాబు.. 2014 ఎన్నికల్లో పిఠాపురం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి మరోసారి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

అయితే 2024 ఎన్నికల్లో పిఠాపురం నుంచి వైసీపీ సీటు మరోసారి ఆశించారు పెండెం దొరబాబు. అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. వంగా గీతకు అవకాశం ఇచ్చారు. దీంతో వంగా గీత విజయం కోసం పెండెం దొరబాబు పనిచేశారు. అయితే 2024 ఎన్నికల్లో పిఠాపురంతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఓటమి పాలవ్వటంతో పెండెం దొరబాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. 2024 ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేసిన దొరబాబు... అప్పటి నుంచే జనసేనలో చేరాలనే ఆసక్తితో ఉన్నారు. తాజాగా సోమవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి తన మనసులో మాట బయటపెట్టడం, ఆయన అంగీకరించడంతో త్వరలోనే దొరబాబు జనసేనలో చేరనున్నారు.



## తిరుమల శ్రీవారికి ఖరీదైన కానుక

**-తిరుపతికి చెందిన సంస్థ ఇచ్చింది**

**-టీటీడీకి అందజేసిన ఇద్దరు భక్తులు**



తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు తరలి వస్తుంటారు.. వారిలో కొందరు కానుకలు, విరాళాలను అందిస్తుంటారు. తాజాగా ఇద్దరు భక్తులు శ్రీవారికి కానుకను అందించారు. తిరుపతికి చెందిన ఏఎంఆర్‌డీ బిల్డర్స్ ఎండీలు మారుతి నాయుడు, దేవేంద్ర నాయుడు రూ.2.28 లక్షలు విలువైన రెండు బజాజ్ ఎలక్ట్రిక్ స్కూటర్లు టీటీడీకి విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట స్కూటర్లకు పూజలు నిర్వహించి డిప్యూటీ ఈవో లోకనాథంకు స్కూటర్ల తాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల డీఐ శ్రీ సుబ్రమణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### అలిపిరి పాదాల మండపం బాలాలయం

తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద గల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధనం కారణంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న బాలాలయం కార్యక్రమాలు సోమవారం ఉదయం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిశాయి . ఇందులో భాగంగా ఉదయం 8 గంటలకు యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షణ నిర్వహించారు. ఉదయం 9.20 నుండి 9.55 గంటల మధ్య మేష లగ్నంలో బాలాలయ సంప్రోక్షణం నిర్వహించారు. తదుపరి మహా సంప్రోక్షణ నిర్వహించే వరకు భక్తులు బాలాలయంలో స్వామివారిని దర్శించుకోవచ్చు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం "బాలాలయం" చేపడతారు. ఇందుకోసం ఆలయంలోని ముఖ మండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేస్తారు. తదుపరి మహా సంప్రోక్షణ జరిగే వరకు స్వామి, అమ్మవార్లకు నిత్యకైంకర్యాలన్నీ ఇక్కడే నిర్వహిస్తారు.

### తరిగొండ శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు

తరిగొండ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో మార్చి 6 నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు మార్చి 5వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల మధ్య అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయ పరిసరాలలో చలువపందిళ్లు, రంగోలీలు, క్యూలైన్లు, బారీకేడ్లు, ఆలయం, మాడ వీధుల్లో శోభాయమానంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 8 నుండి 10 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు ఇలా ఉన్నాయి.

06-03-2025 ఉదయం - ధ్వజారోహణం(ఉదయం 8 నుండి 8.30 గంటల మధ్య మీన లగ్నంలో).. రాత్రి %-% హంసవాహనం. 07-03-2025 ఉదయం - ముత్యపుపందిరి వాహనం.. రాత్రి %-% హనుమంత వాహనం. 08-03-2024 ఉదయం %-% కల్పవృక్ష వాహనం.. రాత్రి %-% సింహ వాహనం. 09-03-2025 ఉదయం %-% తిరుచ్చి ఉత్సవం.. రాత్రి %-% పెద్దశేష వాహనం. 10-03-2025 ఉదయం - తిరుచ్చి ఉత్సవం.. రాత్రి %-% గజవాహనం. 11-03-2025 ఉదయం %-% తిరుచ్చి ఉత్సవం.. రాత్రి %-% సర్వభూపాల వాహనం(సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు).. కల్యాణోత్సవం (రాత్రి 8 నుండి 10 గంటల వరకు), గరుడ వాహనం( రాత్రి 11 నుండి తెల్లవారుజామున 2 గంటల వరకు).

12-03-2025 ఉదయం %-% రథోత్సవం.. రాత్రి %-% ధూళి ఉత్సవం. 13-03-2025 ఉదయం %-% సూర్యప్రభవాహనం.. రాత్రి %-% చంద్రప్రభ వాహనం (సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు), పార్వేట ఉత్సవం( రాత్రి 7 నుండి 8 గంటల వరకు), అశ్వ వాహనం (రాత్రి 8.30 నుండి 10.30 గంటల వరకు). 14-03-2025 ఉదయం %-% వసంతోత్సవం (ఉదయం 7 నుండి 9 గంటల వరకు), చక్రస్నానం (మధ్యాహ్నం 12.05 గంటలకు).. రాత్రి %-% ధ్వజావరోహణం. ( రాత్రి 8 గంటలకు). మార్చి 15వ తేదీ సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహించనున్నారు.

## ఏపీ ప్రజలకు అలర్ట్..

**ఈ తప్పు చేస్తే సంక్షేమ పథకాలు కట్!**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మరికొన్ని హామీలను కూడా త్వరలోనే అమలు చేయనుంది. అయితే ఓ తప్పు చేస్తే ఈ సంక్షేమ పథకాలకు శాశ్వతంగా దూరమయ్యే ఛాన్సుంది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కట్టడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గంజాయి, మాదకద్రవ్యాలు అక్రమ రవాణా చేసిన వారి మీద కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవటంతో పాటుగా.. వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు కట్ చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తూ పట్టుబడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాల లబ్ధిని తొలగించాలనే ప్రతిపాదనను ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి చర్యల ద్వారా గంజాయి సాగు, రవాణా గురించి ఆలోచించేందుకు భయపడతారని.. ఆ రకమైన భయాన్ని కలిగిస్తే వీటిని కట్టడి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. గంజాయి, డ్రగ్స్ కేసుల్లో దొరికిన వారు కొంతకాలం తర్వాత జైలు నుంచి బయటకు వచ్చి మళ్లీ తిరిగి అదే పనులు చేస్తున్నారని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి చర్యల ద్వారా వారిని కట్టడి చేయవచ్చని భావిస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది.

మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలపై చర్చించనున్నట్లు తెలిసింది. మంత్రుల అభిప్రాయాలను తెలుసుకుని ఆ తర్వాత ఓ తుది నిర్ణయానికి రానున్నారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపడుతోంది. ప్రత్యేకంగా ఇందుకోసం ఈగల్స్ పేరిట వ్యవస్థను ఏర్పాటు చేసింది. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అడ్డుకోవడానికి డ్రోన్లను సైతం ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా గంజాయి సాగును గుర్తించి.. పంటను అక్కడికక్కడే ధ్వంసం చేస్తున్నారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రంలో గంజాయి సాగును వంద ఎకరాల్లోపు పరిమితం చేసినట్లు హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బడ్జెట్ సమావేశాల్లో వెల్లడించారు. గంజాయి సాగు, రవాణాకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.



## అసెంబ్లీలో చంద్రబాబుతో పవన్ భేటీ.. ఆ విషయంపైనేనా?

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న వేళ.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఛాంబర్‌కు వెళ్లారు. అసెంబ్లీలోని చంద్రబాబు ఛాంబర్‌కు వెళ్లిన పవన్ కళ్యాణ్.. గంటపాటు ఆయనతో చర్చలు జరిపారు, ఏపీ బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపుల చర్చించినట్లు తెలిసింది. అలాగే తల్లికి వందనం, అన్నదాత పథకాల అమలుపైనా ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. వీటితో పాటు పలు రాజకీయ అంశాలపై ఇద్దరు నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. ముఖ్యంగా ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఎమ్మెల్సీ ఎన్నికలపైనా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించినట్లు సమాచారం. అభ్యర్థులుగా ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది.

ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్న సంగతి తెలిసిందే. మార్చి 29తో ఐదుగురు సభ్యుల పదవీ కాలం ముగియనుంది. ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, అశోక్?బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడు పదవీ కాలం ముగియనుంది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ కూడా సోమవారం విడుదలైంది. ఈ నేపథ్యంలో ఈ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తోంది. అయితే ఎన్డీఏ కూటమి సంఖ్యా బలం దృష్ట్యా ఈ ఐదు స్థానాలు కూటమికే దక్కనున్నాయి. దీంతో కూటమి పార్టీల మధ్య సీట్ల పంపకంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

ఐదు ఎమ్మెల్సీ స్థానాలల్లో జనసేన పార్టీ రెండు, బీజేపీ ఒక ఎమ్మెల్సీ పదవిని కోరుతున్నట్లు తెలిసింది. దీనిపైనా చంద్రబాబు, పవన్ సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఐదు స్థానాలు కూటమికే దక్కనున్న నేపథ్యంలో ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రాని నేతలు, టికెట్ త్యాగం చేసిన నేతలు ఎమ్మెల్సీ స్థానాలను ఆశిస్తున్నారు. ఇక పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఆయనను ఎమ్మెల్సీ చేసి ఆ తర్వాత మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నాగబాబుతో పాటుగా మరొకరికి ఎమ్మెల్సీ పదవిని జనసేన కోరుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. సీట్ల లెక్కలను, అభ్యర్థుల ఎంపికను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.



## బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



సంగెం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అప్పే నాగార్జున గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండడంతో వారిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంటే జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, తదితరులు ఉన్నారు.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉషు పోటీలలో ఖమ్మం జిల్లాకు చెందిన పవిత్ర చారి కి సిల్వర్ మెడల్. అభినందనలు తెలియజేసిన ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి









ఖమ్మం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆల్ ఇండియా యూనివర్సిటీ ఉషు సీనియర్ ఆటల పోటీలు 2025 ఫిబ్రవరి 22 నుండి – ఫిబ్రవరి 27 తారీకు వరకు చండీగర్ రాష్ట్రంలో చండీగర్ యూనివర్సిటీ నందు నిర్వహించబడినవి. ఈ జాతీయ ఉషూ పోటీలకు దేశ నలుమూలల నుండి 131 యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో నుండి సుమారు 1500 మంది ఉష క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. అఖిల భారత విశ్వవిద్యాలయ ఉషు పోటీలకు తెలంగాణ రాష్ట్ర జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి ఖమ్మం జిల్లాకు చెందిన ఉషు క్రీడాకారిణి సర్దార్ పటేల్ స్టేడియం నందు శిక్షణ పొందుతున్న పోడకంటి పవిత్ర చారి చిన్నతనం నుండి మార్షల్ ఆర్ట్స్ మీద మక్కువతో గత కొన్ని సంవత్సరము కాలము నుండి ఉషు క్రీడలలో పలురకముల బహుమతులను సాధించుకుంటూ వస్తుంది. పోడకంటి పవిత్ర చారి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి , జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి, పోటీలలో ప్రథమ ద్వితీయ, తృతీయ, బహుమతులను గెలుపొందడం జరిగింది. ఖమ్మం జిల్లాకు , తెలంగాణ రాష్ట్రానికి, గర్వకారణంగా నిలుస్తుంది. గత సంవత్సరం 2024లో యూనివర్సిటీ జాతీయస్థాయి ఉషు పోటీలలో మూడవ బహుమతి బ్రాంజ్ మెడల్ ను గెలుచుకోవడం జరిగింది. రెండవ సారి ఇప్పుడు జరిగిన ఫిబ్రవరి 22 – ఫిబ్రవరి 27 వరకు జరిగిన చండీగర్లో జాతీయస్థాయి క్రీడలలో ద్వితీయ బహుమతిని (సిల్వర్ మెడలను) సాధించడం జరిగింది. పోడకంటి పవిత్ర చారి నాన్ – దావో ఈవెంట్లో జాతీయస్థాయిలో (సిల్వర్ మెడల్) ద్వితీయ బహుమతి సాధించడం జరిగిందని సీనియర్ ఖమ్మం జిల్లా ఉషు కోచ్ పి.పరిపూర్ణాచారి తెలిపారు సిల్వర్ మెడల్ సాధించిన పవిత్ర చారిని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రత్యేకంగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా యుజన క్రీడల అధికారి టి.సునీల్ కుమార్ రెడ్డి క్రీడాకారిణికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా స్టేడియం అధికారులు పలు క్రీడల సిబ్బంది జాతీయస్థాయి ద్వితీయ బహుమతి పొందిన పవిత్ర చారికి శుభాకాంక్షలు తెలియజేసారు.

## పోలీస్ సిబ్బందికి వైద్య పరిక్షలు,ఏ.ఆర్ ఏ.సీ.పీ.



ఖమ్మం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాగుబండి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ వైద్య పరిక్షల శిభిరాన్ని నిర్వహించామని ఏ.ఆర్ ఏ.సీ.పీ నర్సయ్య తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని వైద్య పరిక్షలు చేసుకున్నారని తెలిపారు. నిరంతరం పని వత్తిడిలో వుండే పోలీస్ సిబ్బంది శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు కార్యక్రమంలో ఆర్.ఐఅప్పలనాయుడు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



హుస్నాబాద్, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి రావాల్సిన అంశాలపై కేంద్రానికి ఎప్పటికప్పుడు విజ్ఞప్తి చేస్తున్నాంకేంద్రం హామీలు ఇచ్చినా, నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, కిషన్ రెడ్డి వల్లే అభివృద్ధి నిధులు రావడం లేదు వరంగల్ ఎయిర్ పోర్టు తన వల్లే వచ్చింది అని పక్క రాష్ట్ర కేంద్ర మంత్రి తో చెప్పించుకున్న ఘనత కిషన్ రెడ్డి దివరంగల్ ఎయిర్ పోర్టల్ కు ఏనాడైనా కిషన్ రెడ్డి ప్రయత్నించారాబండి సంజయ్ ను తొలగించి కేసీఆర్ బినామిగా అధ్యక్షుడు అయ్యాడు ఇప్పుడు కూడా బిఆర్ఎస్ కు బినామీ గా ఉన్నాడుమీరు అడ్డుకొనట్లయితే తెలంగాణకు అభివృద్ధి ప్రాజెక్టులు ఎందుకు రావడం లేదుకాంగ్రెస్ హయాంలో అభివృద్ధి జరగడం కిషన్ రెడ్డి కి ఇష్టం లేదుమేమేమీ కిసాన్ రెడ్డి నీ బిచ్చం వేయమని అడగడం లేదు రాష్ట్ర అభివృద్ధికి నిధులు అడుగుతున్నాంతమిళ నాడు వంటి రాష్ట్రాలు అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేస్తాయి కేంద్రానికి కడుతున్న పన్నుల్లో మేం ఇక్కడ డిఫాల్ట్ కాలేదు కానీ కేంద్రం నుంచి నిధులు తేవడంలో కిసాన్ రెడ్డి కి ప్రణాళిక లేదు ఈ రాష్ట్రంలో ఏమైనా అభివృద్ధి నువ్వు చేస్తే చెప్పాలి రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు సహించంకుల గణన పై నేను స్వయంగా కేసీఆర్ కేటీఆర్ హరీశ్ రావు లకు ఫారాలు పంపాను అయినా వారు వివరాలు ఇవ్వలేదుకుల గణన పై బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కు ఇక లేదుకులఘనన ను కేంద్రంలో ఆమోదింప చేసే బాధ్యత రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులదేగుజరాత్ సిఎం గా ఉన్నప్పుడు డెబ్బై కులాల్ని ఓబీసీ లుగా గుర్తించినట్లు చెప్పారు తెలంగాణ అభివృద్ధి నిరోధకులుగా ఇక్కడి కేంద్ర మంత్రులు ఎందుకు ప్రవర్తిస్తున్నారో చెప్పాలి హైదారాబాద్ రామగుండం రాజీవ్ రహదారి ఎనిమిది వరసల రహదారిగా మార్చాలని కోరుతున్నాం అని అన్నారు .

## ప్రధానమంత్రి మోడీ కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి చిత్రపటానికి పాలాభిషేకం



కేసముద్రం, 03 మార్చ్ (క్రాంతిన్యూస్ ): కేసముద్రం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఉప్పునూతుల రమేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల స్వప్నం మామునూరు ఎయిర్పోర్ట్ కి కేంద్రం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ జ్యోతిరావు పూలే సెంటర్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి అలాగే భారత పౌర విమానాయా కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల నరసింహారెడ్డి జిల్లా కోశాధికారి ఓలం శ్రీను మండల ప్రధాన కార్యదర్శిలు గాంధీ వెంకట్ రెడ్డి బోగోజు నాగేశ్వరా చారి బోనగిరి ఉపేందర్ మండల మండల ఉపాధ్యక్షులు వేముల సతీష్ రెడ్డి నాయకులు బచ్చు లక్ష్మీనారాయణ మల్యాల రాములు ఖాసీం రోజ్జోజుచారి వేల్పుల ఐలు గొట్ట వెంకన్న బానోత్ రమేష్ బెజ్జం సురేష్ పల్సరవి గౌడ్ ముడావత్ అశోక్ కంచ సురేందర్ సింగంశెట్టి మధు దాసరి వెంకన్న జంగిటి అనిల్ బొల్లోజు వీరన్న తదితరులు పాల్గొనడం జరిగింది

## వరంగల్ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం



హనుమకొండ, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,వరంగల్ పశ్చిమశాసన సభ్యులు హన్మకొండజిల్లాపార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కృషివల్లే ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పునరుద్ఘటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ దశదిశ మారబోతుందని ఎంపీ స్పష్టం చేశారు.తెలంగాణ రొండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.బీ ఆర్ ఎస్ నాయకుల తీరువిచిత్రంగా ఉందని,పనిచేసింది ఒకరైతే మేమే తెచ్చామని చెప్పుకొవడం సిగ్గుచేటు అని విమర్శించారు. గతపదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎన్ ఓసి కొరకు ఒక్కసారైనా ప్రయత్నం చేశారాఅంటూ సూటిగా ప్రశ్నించారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో దీనిపై సీఎం రేవంత్ రెడ్డి పౌర విమానయానశాఖతో చర్చించి గత నెల25న ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్?కు లేఖ రాయడం జరిగిందని పేర్కొన్నారు. హెచ్ఏఎల్ కు పంపడంతో అక్కడి నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ రావడంతో మామనూరు ఎయిర్ పోర్ట్ కు కేంద్రం అనుమతినిచ్చిందని తెలియజేశారు. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను రూపాయలను విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలియజేసారు. ముఖ్యమంత్రి పర్యవేక్షణలో మామునూరు ఎయిర్పోర్ట్ నిర్మాణం అద్భుతంగాఉండబోతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏయిర్ పోర్ట్ అభివృద్ధితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్,ఐటి, పర్యాటక,పారిశ్రామిక అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. వరంగల్ మహానగరంలో 20 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు. రైల్వే సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. రైల్వే డివిజన్ ఏర్పాటు విషయంపై కేంద్ర రైల్వేశాఖమంత్రిని కలుస్తామని తెలిపారు. కాజీపేట రైల్వే బ్రిడ్జి పనులు త్వరలో పూర్తవుతాయన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు అందరం కలిసి కట్టుగా జిల్లాను మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద సీతారామ ప్రాజెక్ట్ పనులు పంప్ హౌస్ పరిశీలించిన మంత్రి తుమ్మల.



భద్రాద్రి కొత్తగూడెం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ):కృష్ణా జలాల పంపిణీ లో కేంద్రం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంది.తెలంగాణ కు నీటి కేటాయింపులు పై కేంద్ర జలశక్తి మంత్రిని మంత్రిని కలిసేందుకు సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిల్లీకి వెళ్లారు.దక్షిణాది రాష్ట్రాల పై కేంద్రం వివక్ష చూపిస్తుంది.జనాభా నియంత్రణ చేస్తే బహుమతిగా నిధులు తగ్గిస్తున్నారు.రాజీవ్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టు కు సాగునీరు, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లిఫ్ట్ లతో గోదావరి జలాలు తరలింపు.వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు తరలింపు తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ.లక్షా 30 వేల ఎకరాల్లో సాగు నీటి ఎద్దడి లేకుండా నీటి తరలింపు.సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన.



తిరుమలాయపాలెం, 03 మార్చి (క్రాంతిన్యూస్ ): తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల వివాహం చేసుకున్న ఓ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గోళ్ల లింగయ్య, కొలిచలం వెంకటేశ్వర్లు, మాచర్ల నాగరాజు, వారా నాగరాజు, మద్దినేని వారినాథ్, తోట వెంకట్, వాసు, చింతకాయల యశ్వంత్, మాచర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలివ్ ఆయిల్ పై అప్రమత్తంగా ఉండండి..

## అధిక వినియోగం వల్ల లేని సమస్యలు!?

హెల్త్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ): ఆలివ్ ఆయిల్.. ఎన్నో హెల్దీ ఫ్యాట్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలను కలిగి ఉంటుంది. అందుకే, చాలా మంది నూనెల్లోకెల్లా ఇది హెల్దీ చాయిస్ అనుకుంటారు. అందుకే, వీటిని తమ డైట్‌లో కూడా చేర్చుకున్నారు. ఎన్ని లాభాలున్నాయనే విషయం గురించి చాలా మందికి తెలిసిందే.. మరోవైపు ఈ నూనె కారణంగా కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. దీనిని రెగ్యులర్‌గా డైట్‌లో యాడ్ చేస్తే వచ్చే సమస్యలేంటో తెలుసుకోండి.

**న్యూట్రియెంట్స్ ఇన్‌బ్యాలెన్స్‌తో గుండె సమస్యలు**

మనం వంటల్లో ఎక్కువగా ఆలివ్ ఆయిల్ వాడడం వల్ల సమస్యలు పెరుగుతాయి. సలాడ్ డ్రెస్సింగ్, కుకింగ్‌లో మనం ఆలివ్ ఆయిల్‌ని మాత్రమే వాడడం వల్ల అందులోని ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, బ్రెయిన్, హార్ట్ హెల్త్‌పై నెగెటివ్ ఎఫెక్ట్స్‌ని చూపిస్తాయి. మనం ఎక్కువగా వాడడం వల్ల ట్రైగ్లిజరైడ్ లెవల్స్ పెరిగే అవకాశం ఉంది.

**గట్ హెల్త్ :** ఆలివ్ ఆయిల్‌లో ఫ్యాట్స్, కేలరీలు ఉంటాయి. టేబుల్ స్పూన్‌లో 120 కేలరీల వరకూ ఉంటాయి. అయితే, మనం ఎక్కువగా ఆలివ్ ఆయిల్ తీసుకున్నప్పుడులోని అందులోని ఫ్యాట్ కంటెంట్ మనకి డైజెషన్ కాదు. దీంతో జీర్ణవ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. దీంతో డయేరియా, గాల్‌స్టోన్స్ వస్తాయి. అదే విధంగా, బరువు కూడా పెరిగే అవకాశం ఉంది.

**గుండె సమస్యలు :**న్యూట్రిషనిస్ట్ ప్రకారం రిఫైండ్ లేదా హైడ్రోజెనేటెడ్ ఆలివ్ ఆయిల్‌లో ఆల్టర్డ్ మోలెక్యులర్ స్ట్రక్చర్ ఉంటుంది. ఇది ఆలివ్ ఆయిల్‌లోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్ కంటెంట్‌ని తగ్గిస్తాయి. దీంతో దీని వల్ల వచ్చే లాభాలను తగ్గుతాయి. అద విధంగా, ఎక్కువగా వాడడం వల్ల గుడ్ కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గి బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా ఆలివ్ ఆయిల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల బ్లడ్ ప్రెజర్ లెవల్స్‌ని తగ్గిస్తాయి. దీని వల్ల అలసట, స్ట్రోక్, కిడ్నీ ఫెయిల్ అయ్యే అవకాశం ఉంది.

**బరువు పెరగడం, మెటబాలిజం దెబ్బతినడం**

అదే విధంగా ఎక్కువగా ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల బరువు పెరగడం, కేలరీల కంటెంట్ పెరగడం వంటివి ఉంటాయి. ఓ టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్‌లో 120 కేలరీల వరకూ ఉంటాయి. అయితే, మనం ఎక్కువగా



ఆయిల్ తీసుకున్నప్పుడు విసెరల్ ఫ్యాట్ పెరిగి బరువు పెరగడం, మెటబాలిక్ సిండ్రోమ్ పెరగడం దీని వల్ల హైపర్ టెన్షన్ వంటివి పెరిగి గుండెసమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**డయేరియా**

మనం ఎక్కువగా ఆయిల్ తీసుకున్నప్పుడు జీర్ణవ్యవస్థ దానిని ప్రాసెస్ చేసినప్పుడు ఇబ్బందులు వస్తాయి. బ్లోటింగ్, డయేరియా ఇలా ఒక్కొక్కరికి ఒక్కో సమస్య ఉండొచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థని అస్తవ్యస్థం అయ్యే అవకాశం ఉంది.

**బ్లడ్ షుగర్స్ తగ్గడం :** ఆలివ్ ఆయిల్ తీసుకోవడం వల్ల ఇన్సులిన్ రెసిస్టెన్స్ పెరుగుతుంది. దీంతో బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో హైపోగ్లైసీమియా, చమటలు పట్టడం, నీరసంగా అనిపించడం జరుగుతుంది. ఇది షుగర్ ఉన్నవారికి మరింత సమస్యగా మారుతుంది. అందుకే, షుగర్ ఉన్నవారు ఆలివ్ ఆయిల్ వాడితే ఎంత తీసుకోవాలి.. ఎప్పుడు తీసుకోవాలనేది తెలిసి ఉండాలి.

**సమస్యలు రాకుండా :** ఆలివ్ ఆయిల్ మంచిదే అయినప్పటికీ అది ఎంత పరిమాణంలో తీసుకోవాలో తెలిసి ఉండాలి.

అదే విధంగా మనం తీసుకునే ఆలివ్ ఆలివ్ ఆయిల్ రిఫైండ్ కానిది, కోల్డ్ ప్రెస్డ్ ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ అయి ఉండాలి.

అదే విధంగా, కొంతమందికి ఈ ఆయిల్ పడకపోవచ్చు. అలాంటి వారు ఈ ఆయిల్‌కి దూరంగా ఉండడం మంచిది.


మనం రెగ్యులర్‌గా వాడాలనుకుంటే ఎక్కువ మొత్తంలో వాడకుండా అలా స్ప్రే చేయండి. దీంతో ఎక్కువగా తీసుకోం. ఆరోగ్య సమస్యలకి దూరంగా ఉంటాం.

మొత్తానికి ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి మేలు చేసే ఆయిల్. కానీ, మనం తీసుకునే పరిమాణం, క్వాలిటీని బట్టి ఉంటుంది. ఇవన్నీ గుర్తుంచుకుని ఆలివ్ ఆయిల్‌ని వాడడం మంచిది.

# థైరాయిడ్ సమస్య ఉంటే

## ఈ ఆహారాలకు దూరంగా ఉండాల్సిందే!

హెల్త్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుత తరుణంలో థైరాయిడ్ సమస్య చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఇందుకు కారణాలు కూడా



సరిగ్గా తెలియడం లేదు. అయోడిన్ లోపం కారణంగానే ఈ సమస్య వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే థైరాయిడ్‌లో రెండు రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఒకటి హైపో థైరాయిడిజం కాగా రెండోది హైపర్ థైరాయిడిజం. రెండు సమస్యల్లోనూ కొన్ని లక్షణాలు మనకు కామన్‌గా కనిపిస్తాయి. కానీ రెండింటికి చెందిన కొన్ని లక్షణాలు మాత్రం వేర్వేరుగా ఉంటాయి. అయితే చాలా మందికి మాత్రం హైపో థైరాయిడ్ సమస్య వస్తుంటుంది. ఇందులో భాగంగా బరువు అధికంగా పెరిగిపోతారు. శిరోజాలు రాలిపోతుంటాయి. చర్మం పొడిబారిపోతుంది. ఎల్లప్పుడూ బద్దకంగా ఉంటారు. ఇలాంటి లక్షణాలు ఉంటే దాన్ని హైపో థైరాయిడిజం సమస్యగా భావించాలి.

**సోయా ఉత్పత్తులు :** హైపో థైరాయిడిజం ఉన్నవారు డాక్టర్ ఇచ్చిన సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే రోజూ వ్యాయామం చేయాలి. దీంతోపాటు డైట్ విషయంలోనూ పలు మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా పలు రకాల ఆహారాలను హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు తినకూడదు. తింటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువవుతుంది. ఇక హైపో థైరాయిడిజం ఉన్నవారు తినకూడని ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. హైపో థైరాయిడిజం ఉంటే సోయా లేదా సోయా ఉత్పత్తులను అసలు తినకూడదు. సోయా లేదా సోయా ఉత్పత్తుల్లో ఐసోఫ్లేవోన్స్ ఉంటాయి. ఇవి థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. కనుక సోయా లేదా సోయా ఉత్పత్తులను తీసుకోకూడదు. సోయా తోపు, సోయా పాలు, సోయా ప్రోటీన్ వంటి ఆహారాలను తినకూడదు. అలాగే సోయాతో తయారు చేసే మీల్ మేకర్‌లను కూడా తినకూడదు. ఇవన్నీ థైరాయిడ్ సమస్యను మరింత ఎక్కువ చేస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలి.

**టీ, కాఫీ :** టీ, కాఫీలను కూడా తక్కువగా తీసుకోవాలి. ముఖ్యంగా థైరాయిడ్ మెడిసిన్ వేసుకున్న తరువాత కనీసం 30 నుంచి 60 నిమిషాలు ఆగిన తరువాతే టీ లేదా కాఫీ సేవించాలి. లేదంటే థైరాయిడ్ మెడిసిన్‌ను శరీరం సరిగ్గా శోషించుకోకుండా టీ లేదా కాఫీలోని కెఫీన్ అడ్డుకుంటుంది. దీంతో థైరాయిడ్ సమస్య ఎక్కువవుతుంది. కనుక టీ, కాఫీలను తాగే థైరాయిడ్ పేషెంట్లు ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలి. అలాగే హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు కొవ్వు పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. లేదంటే థైరాయిడ్ గ్రంథిపై ప్రభావం పడుతుంది. థైరాయిడ్ గ్రంథి హార్మోన్లను సరిగ్గా ఉత్పత్తి చేయలేదు. కనుక కొవ్వు పదార్థాలను కూడా వీరు తినకూడదు.

**ప్రాసెస్ చేయబడిన ఆహారాలు :**హైపో థైరాయిడిజం సమస్య ఉన్నవారు ప్రాసెస్ చేయబడిన ఆహారాలను సైతం తీసుకోరాదు. ఇవి కూడా థైరాయిడ్ గ్రంథి పనితీరుకు ఆటంకం కలిగిస్తాయి. చిప్స్, బేకరీ ఆహారాల, బిస్కెట్లు, సూప్‌లు, ఫ్రిజ్‌లో నిల్వ చేయబడిన ఫ్రోజెన్ ఆహారాలు, ప్యాకెట్ ఫుడ్స్ వంటివి ఈ కోవకు చెందుతాయి. కనుక థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఈ ఆహారాలకు సైతం దూరంగా ఉంటే మంచిది. అలాగే రిఫైన్డ్ ఆహారాలను కూడా థైరాయిడ్ సమస్య ఉన్నవారు తినకూడదు. ముఖ్యంగా స్వీట్లు ఈ కోవకు చెందుతాయి. స్వీట్లను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. దీంతో థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుచుకోవచ్చు. అదేవిధంగా తెలుపు రంగులో ఉండే బ్రెడ్, మొక్కజొన్న వంటి ఆహారాలకు సైతం థైరాయిడ్ ఉన్నవారు దూరంగా ఉండాలి. లేదంటే థైరాయిడ్ సమస్య మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉంటుంది. ఇలా పలు ఆహారాలకు దూరంగా ఉంటే థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుచుకోవచ్చు.

# రోజూ పెరుగు తినడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు!

హెల్త్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):పెరుగు తినడం వల్ల పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పెరుగులో ప్రోటీన్స్, కాల్షియం, విటమిన్లు, మినరల్స్ ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎముకలకి చాలా మంచిది. పెరుగులోని ప్రోబయోటిక్స్ జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. ఇది అసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగులోని కాల్షియం, విటమిన్లు, కేలరీలు, ప్రోటీన్ శరీరానికి సరైన పోషణను అందిస్తాయి. పెరుగు కాల్షియం, విటమిన్లు బి2, బి12, పొటాషియం,



మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటుంది. రోజూ పెరుగు తీసుకోవడం వల్ల పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. పెరుగులో కొవ్వు తక్కువగా ఉంటుంది. గుడ్ కొలెస్ట్రాల్ ఉంటుంది. ఇందులోని కొవ్వు గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. అధిక రక్తపోటు తగ్గుతుంది. పెరుగులోని ప్రోటీన్స్ అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. కాబట్టి బరువు కూడా తగ్గుతారు. ఇక ఇందులోని కాల్షియం తలనొప్పి తగ్గిస్తాయి. అంతేకాదు..పెరుగు తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పెరుగు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగు చుండ్రుతో సహా అనేక జుట్టు సమస్యలను తగ్గిస్తుంది.

## ‘అఫ్గానిస్తాన్‌ను చూసి నేర్చుకోండి’..

# విండీస్‌కు వివ్ రిచర్డ్స్ హితవు

స్పోర్ట్స్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ): ప్రస్తుతం జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో వెస్టిండీస్ జట్టుకు పాల్గొనే అర్హత లేకపోవడం బాధ, ఒకింత చిరాకు పరుస్తోందని కరీబియన్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ చెప్పారు. తాజా మెగా టోర్నీలో వన్డే ప్రపంచకప్ మాజీ చాంపియన్లు విండీస్, శ్రీలంక జట్లు అర్హత సాధించలేకపోయాయి. దీనిపై ఆయన మాట్లాడుతూ... క్రికెట్‌లో రోజురోజుకు పరిణతి సాధిస్తూ... ప్రదర్శన మెరుగుపర్చుకుంటున్న అఫ్గానిస్తాన్ జట్టును చూసి తమ ఆటగాళ్లు ఎంతో నేర్చుకోవాలని హితవు పలికారు. ‘మైదానంలో దిగినపుడు అఫ్గాన్ ఆటగాళ్లలో కసి కనిపిస్తుంది. వారి పోరాటం ముచ్చటేస్తుంది. ఎందుకంటే అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చి ఏన్నో ఏళ్ళు కాలేదు. అయినాసరే... దశాబ్దాలుగా ఆడుతున్న మిగతా జట్ల కంటే ఎంతో మెరుగ్గా అఫ్గాన్ ఆడుతోంది. ఏటికేడు ప్రగతి సాధిస్తున్న వారి ఆటతీరు అద్భుతం. ఈ చాంపియన్స్ ట్రోఫీనే చూసుకుంటే మా వెస్టిండీస్ జట్టు టాప్-8లో లేక టోర్నీకి దూరమైంది. మరోవైపు నిలకడగా రాణిస్తున్న అఫ్గానిస్తాన్ మేటి జట్లతో తలపడుతోంది’ అని అన్నారు.

ఇలాంటి జట్టును, ప్రతిభను చూసి వెస్టిండీస్‌మారాలన్నారు. క్రికెటర్లు మాత్రమే కాదు... బోర్డు, దేశవాళీ పరిస్థితులు అన్నింటా మార్పు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్ మ్యాచ్‌లను దుబాయ్‌లో నిర్వహించడంపై రిచర్డ్స్ కాస్త అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇంగ్లండ్ మాజీలు నాసిర్ హుస్సేన్, మైక్ అథర్టన్ ఒక్క దుబాయ్ వేదికపై భారత్ అన్ని మ్యాచ్‌లు ఆడటం, వచ్చే అనుకూలతలపై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే.



## ‘బాబర్ ఆజం ముందు విరాట్ కోహ్లి జీరో’

### పాక్ మాజీ క్రికెటర్



స్పోర్ట్స్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):ఛాంపియన్స్ ట్రోఫీ-20525లో పాకిస్తాన్ చెత్త ప్రదర్శనతో గ్రూపు స్టేజిలోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే. అయినప్పటికి ఆ దేశ మాజీ క్రికెటర్ల బుద్ధి మాత్రం మారలేదు. వసీం అక్రమ్, షోయబ్ అక్తర్, వకార్ యూనిస్ వంటి పాక్ దిగ్గజాలు తమ జట్టుపై విమర్శల వర్షం కురిపిస్తుంటే.. మరి కొంతమంది మాజీ క్రికెటర్లు మాత్రం భారత్‌పై విషం చిమ్ముతున్నారు. తాజాగా పాకిస్తాన మాజీ క్రికెటర్ మొహ్సిన్ ఖాన్.. భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లిని కించపరిచి మాట్లాడాడు. విరాట్ కోహ్లి కంటే పాక్ ఆటగాడు బాబర్ ఆజం ఎంతో బెటర్ అని అతడు విమర్శించాడు.


మీకు ఒక్క విషయం చెప్పాలనకుంటున్నాను. బాబర్ ఆజంతో విరాట్ కోహ్లిని దయచేసి పోల్చవద్దు. బాబర్ ముంగిట విరాట్ కోహ్లి జీరో. మనం ఇక్కడ ఎవరు మంచి ఆటగాడు అనే దాని గురించి మాట్లాడటం లేదు. ఇక ఈ విషయం గురించి వదిలేద్దాం. పాకిస్తాన్ క్రికెట్ పతనం గురించి మాట్లాడుతున్నాము. ప్రణాళిక లేదు, వ్యూహాలు లేవు, జవాబుదారీతనం లేదు. పాక్ క్రికెట్ నాశనం అవుతోంది అని మొహ్సిన్ ఖాన్ ARY న్యూస్‌తో పేర్కొన్నారు.

కాగా ఈ మెగా టోర్నీలో బాబర్ ఆజం విఫలమయ్యాడు. రెండు మ్యాచ్‌ల్లో కేవలం 87 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు విరాట్ కోహ్లి మాత్రం పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ చెలరేగాడు. దీంతో తమ జట్టుపై విరాట్ సెంచరీ చేయడాన్ని పాక్ మాజీలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే కోహ్లిపై తమ అక్కసును వెల్లగక్కుతున్నారు.

అయితే మొహ్సిన్ ఖాన్‌కు భారత అభిమానులు గట్టిగా కౌంటిరిస్తున్నారు. విరాట్? కోహ్లికి బాబర్‌కు పోలికా, కొంచమైనా సిగ్గు ఉండాలి అంటూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. కాగా మెగా టోర్నీలో భారత జట్టు అదరగొడుతోంది. వరుసగా మూడు విజయాలతో గ్రూపు స్టేజిని టీమిండియా అజేయంగా ముగించింది. మంగళవారం జరగనున్న తొలి సెమీఫైనల్లో ఆసీస్‌తో భారత్ అమీతుమీ తెల్చుకోనుంది.

## నమస్తే దివ్య.. వైశాలి ఉదంతంతో ఇలా

## సంస్కారవంతంగా..



స్పోర్ట్స్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ): ఉజ్బెకిస్తాన్ గ్రాండ్‌మాస్టర్ నొదిర్బెక్ యకుబొయెవ్ తీరు మార్చుకున్నాడు. ప్రత్యర్థిని గౌరవించి సంస్కారం చూపాడు. ప్రాగ్ చెస్ ఫెస్టివల్‌లో భాగంగా చాలెంజర్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న నొదిర్బెక్ తనకు ఎదురైన భారత ప్రత్యర్థి, ప్రపంచ జూనియర్ చాంపియన్ దివ్య దేశ్‌ముఖ్ కి రెండు చేతులు జోడించి ‘నమస్తే’ అన్నాడు. దీనికి దివ్య కూడా ప్రతి నమస్కారం చేసింది.కాగా 23 ఏళ్ల యకుబొయెవ్ మూడో రౌండ్‌కు ముందు దివ్యకు నమస్కరించాడు. ఈ రౌండ్లో ఉజ్బెకిస్తాన్ ఆటగాడు... భారత అమ్మాయిపై విజయం సాధించాడు. మూడు రౌండ్లలో ఒక గేమ్ నెగ్గిన దివ్య రెండు గేముల్లో ఓడింది. ఉజ్బెక్ ప్లేయర్ తాజా వ్యవహారశైలి గతంలో భారత మహిళా గ్రాండ్‌మాస్టర్ వైశాలి ఉదంతాన్ని మరిచిపోయేలా చేసింది.

అప్పుడేం జరిగిందంటే...

జనవరిలో టాటా స్టీల్ చాలెంజర్స్ చెస్ టోర్నీలో (విక్‌ఆన్‌జీ, నెదర్లాండ్స్) నొదిర్బెక్... వైశాలి మధ్య మ్యాచ్ మొదలయ్యేందుకు ముందు ఆనవాయితీ ప్రకారం భారత అమ్మాయి కరచాలనం కోసం చేయి చాచగా... అదేం అక్కర్లేదన్నట్లుగా ఉజ్బెక్ ఆటగాడు షేక్‌హ్యాండ్‌కు నిరాకరించాడు. ఈ ‘నో షేక్‌హ్యాండ్’ ఉదంతం సోషల్ మీడియాలో వివాదం రేపింది. నెటిజన్లంతా నొదిర్బెక్ సంస్కారహీనుడంటూ కామెంట్లు పెట్టారు.

ఇది కాస్తా వైరల్ కావడంతో వెంటనే ఉజ్బెకిస్తాన్ ఆటగాడు... కావాలని నిరాకరించలేదని, మతపరమైన కట్టుబాట్లతోనే పరాయి అమ్మాయి చేతిని తాకలేదని... ప్రతిభావంతురాలైన వైశాలీ అన్నా... భారతీయులన్నా తనకెంతో గౌరవమని ‘ఎక్స్’లో వివరణ ఇచ్చాడు. కేవలం ట్వీట్‌తో ఆగకుండా టోర్నీ ఆడేందుకు వచ్చిన అక్కాతమ్ముళ్లు వైశాలి, ప్రజ్ఞానందలతో పాటు తోడుగా వచ్చిన వారి తల్లి నాగలక్ష్మిని వ్యక్తిగతంగా కలిసి పూలు, చాక్లెట్లు ఇచ్చి క్షమాపణలు చెప్పడంతో ఆ వివాదం అక్కడితో ముగిసింది.

## టీమిండియాతో సెమీస్‌కి ముందు

## ఆసీస్‌కు భారీ ఎదురుదెబ్బ!



స్పోర్ట్స్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా మంగళవారం తొలి సెమీ ఫైనల్‌లో టీమిండియా-ఆస్ట్రేలియా జట్లు తలపడనున్న విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌కి ముందు ఆస్ట్రేలియా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఓపెనర్ మాథ్యూ షార్ట్ గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. కీలకమైన భారత్‌తో జరిగే మ్యాచ్‌కు ఆస్ట్రేలియా సిద్ధమవుతున్న తరుణంలో షార్ట్ గాయం వాళ్లకు తీవ్ర నష్టం చేసే అవకాశం ఉంది. కాగా, ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షార్ట్ గాయపడ్డాడు. గాయంతో బాధపడుతున్న షార్ట్ మెరుగైన చికిత్స కోసం ఆస్ట్రేలియాకు వెళ్తున్నాడు. ఇక అతని స్థానంలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కూపర్ కొన్నోలీని జట్టులోకి తీసుకుంది. కూపర్ మార్చి 4న టీమిండియాతో జరిగే సెమీ ఫైనల్‌కు అందుబాటులో ఉంటాడని సమాచారం.

21 ఏళ్ల ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ ఆస్ట్రేలియాకు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్‌గా ఉన్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన కూపర్‌ను ఆస్ట్రేలియా టీమిండియాతో సెమీస్‌లో మ్యాచ్ కోసం ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకునే అవకాశం ఉంది. అయితే కూపర్ ఇప్పటి వరకు ఆస్ట్రేలియా తరఫున కేవలం మూడు వన్డేలు మాత్రమే ఆడాడు. అయితే షార్ట్ గాయంతో తప్పుకోవడంతో మరి ఆస్ట్రేలియా ఓపెనర్‌గా ట్రావిస్ హెడ్‌తో కలిసి ఎవరు ఓపెన్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. జట్టులో డాషింగ్ యంగ్ ఓపెనర్ జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ ఉన్నాడు. మరి అతన్ని ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకుంటారా? లేక వికెట్ కీపర్ ఇంగ్లిస్‌తో ఓపెన్ చేయిస్తారా అనేది కూడా ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఏది ఏమైనా షార్ట్ గాయంతో దూరం కావడం ఆస్ట్రేలియాకు కచ్చితంగా పెద్ద దెబ్బ. ఇది టీమిండియాకు కలిసొచ్చే అంశమే.

## ధృవ్, తనీశ జోడీ నిష్క్రమణ



స్పోర్ట్స్ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):జర్మన్ ఓపెన్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత ద్వయం ధృవ్ కపిల, తనీశా క్యాస్ట్రో పోరాటం ముగిసింది. ఆదివారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీఫైనల్లో ధృవ్, తనీశ జోడీ 23-25, 21-10, 15-21తో ఇండోనేషియా జంట రేహాన్ నౌఫాల్, గ్లోరయా ఇమాన్యుయెల్ చేతిలో ఓడింది. గంట పాటు సాగిన పోరులో ఎనిమిదో సీడ్ జోడీ ప్రత్యర్థికి దీటైన పోటీనివ్వడంలో విఫలమైంది.

# సినిమా న్యూస్



## ఆస్కార్-2025 విజేతలు వీరే..



మూవీ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు.

ఇక 'ఏ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్‌లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది.

లాస్ ఏంజెలెస్ డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరిగిన 97వ అకాడెమీ అవార్డుల వేడుకకు హాలీవుడ్ ముఖ్య తారాగణంతో పాటు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. నటీమణులు ఫ్యాషన్ ప్రపంచానికి సరికొత్త భాష్యం చెబుతూ ట్రెండీ దుస్తుల్లో మెరిశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆస్కార్ అవార్డుల వేడుకకు వచ్చిన అతిథులతో నటి, వ్యాఖ్యాత అమేలియా డిమోల్డెన్‌బర్గ్ చిట్‌చాట్ చేశారు. అరియానా గ్రాండే, సింథియా ఎరివో, దోజా క్యాట్, లిసా, క్వీన్ లతీఫా, రేయ్‌లు తమ ప్రదర్శనతో ఆహూతులను అలరించారు.

ఆస్కార్ విజేతలు వీళ్లే..

ఉత్తమ చిత్రం – అనోరా
ఉత్తమ నటుడు – అడ్రియన్ బ్రాడీ (ది బ్రూటలిస్ట్)
ఉత్తమ నటి – మైకీ మ్యాడిసన్ (అనోరా)
ఉత్తమ దర్శకత్వం – అనోరా (సీన్ బేకర్)
ఉత్తమ సహాయ నటుడు – కీరన్ కైల్ కల్కిన్ (ది రియల్ పెయిన్)
ఉత్తమ సహాయ నటి – జోయా సాల్డానా (ఎమిలియా పెరెజ్)
ఉత్తమ స్క్రీన్‌ప్లే – అనోరా (సీన్ బేకర్)
ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే – కాన్‌క్లేవ్ (పీటర్ స్ట్రాగన్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ – వికెడ్ (పాల్ తేజ్‌వెల్)
ఉత్తమ మేకప్, హెయిల్‌స్టైల్ – ది సబ్‌స్టాన్స్
ఉత్తమ ఎడిటింగ్ – అనోరా (సీన్ బేకర్)
ఉత్తమ సినిమాటోగ్రఫీ – ది బ్రూటలిస్ట్ (లాల్ క్రాలే)
ఉత్తమ సౌండ్ – డ్యూన్: పార్ట్2
ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ – డ్యూన్:పార్ట్2
ఉత్తమ ఒరిజినల్ సాంగ్ – ఎల్ మాల్ (ఎమిలియా పెరెజ్)
ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ – ఐయామ్ స్టిల్ హియర్ (వాల్టర్ సాలెస్– బ్రెజిల్)
ఉత్తమ ఒరిజినల్ స్కోర్ – ది బ్రూటలిస్ట్ (డానియల్ బ్లమ్‌బెర్గ్)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ – వికెడ్
ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ – ఐయామ్ నాట్ ఏ రోబో
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్– ది ఓన్లీ గర్ల్ ఇన్ ది ఆర్కెస్ట్రా
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ – నో అదర్ ల్యాండ్
ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ – ఫ్లో
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్‌ఫిల్మ్ – ఇన్ ది షాడో ఆఫ్ ది సైప్రెస్ .

## నేషనల్ క్రష్ లేడీ ఓరియెంటెడ్ మూవీ?



మూవీ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):ప్రస్తుతం రష్మిక టైమ్ నడుస్తున్నది. ఇండియాలోనే ఇప్పుడామె టాప్ హీరోయిన్. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఆమె నటించిన 'యానిమల్' వెయ్యికోట్లను కొల్లగొడితే.. 'పుష్ప2' ఏకంగా పద్దెనిమిది వందలకోట్ల మార్క్‌ని దాటేసింది. ఇక 'ఛావా' సినిమా అయితే.. ఇప్పటికే అయిదొందల కోట్ల మార్క్‌ని టచ్ చేసింది. మొత్తంగా ఆమె నటించిన మూడు సినిమాల కలెక్షన్లు కలిపితే మూడువేల కోట్ల పైమాటే. ఇప్పుడున్న ఏ హీరోయిన్‌కీ లేని రికార్డ్ ఇది. స్టార్ హీరోల సినిమాలక్కూడా ఇప్పుడామె అదనపు ఆకర్షణ. అభినయ పరంగా అయితే చెప్పాల్సిన పనేలేదు. అందుకే.. ఈ అందాలభామ డేట్లు కోసం నిర్మాతలు క్యూ కడుతున్నారు. ఇదిలావుంటే.. రష్మికతో ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమా నిర్మించేందుకు టాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర నిర్మాణ సంస్థ సన్నాహాలు చేస్తున్నదని టాక్. పాన్ ఇండియా స్థాయిలో ఆమెకున్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని 70 నుంచి వందకోట్ల బడ్జెట్‌తో ఈ సినిమా నిర్మించనున్నారట. ప్రస్తుతం సల్మాన్‌తో 'సికిందర్'లో నటిస్తూ బిజీగా ఉన్నది రష్మిక. ఆ సినిమా తర్వాత రష్మిక నుంచి బల్క్ డేట్లు తీసుకునేందుకు సదరు నిర్మాతలు సిద్ధమవుతున్నారట. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

## అడవుల్లో మోగ్లీ పోరాటాలు



మూవీ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):రోషన్ కనకాల కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ 2025'. సాక్షి సాగర్ మదోల్కర్ కథానాయిక. 'కలర్‌ఫొటో'ఫేం సందీప్‌రాజ్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివర్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. రంపచోడవరం, మారేడుమిల్లి ఫారెస్ట్‌లో 20రోజుల పాటు క్రూషియల్ షెడ్యూల్‌ని పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించినట్లు మేకర్స్ తెలిపారు. ఇందులో రోషన్ కనకాల వైవిధ్యమైన పాత్రను పోషిస్తున్నారని, ఫారెస్ట్ నేపథ్యంలో సాగే అద్భుతమైన ప్రేమకథ ఇదని వారు చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: రామ మారుతి ఎం. సంగీతం: కాలభైరవ, సహ నిర్మాత: వివేక్ కూచిభొట్ల.

## పెళ్లి తర్వాత యంగ్ హీరోతో కీర్తీ సురేష్ కొత్త సినిమా



మూవీ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ):నటి కీర్తి సురేష్‌ను లక్కీ హీరోయిన్‌గా పేర్కొనవచ్చు. బాల నటిగా రంగ ప్రవేశం చేసిన ఈమె ఆ తర్వాత కథానాయకిగా మాతృభాషలో పరిచయమైనా, ఆ వెంటనే కోలీవుడ్, టాలీవుడ్‌లోనూ అడుగుపెట్టేశారు. అలా చాలా తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ అంతస్తును పొందారు. అంతేకాదు అతి తక్కువ వయసులోనే జాతీయ అవార్డును గెలుచుకున్నారు. ఆపై బేబీ జాన్ చిత్రంతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. కోలీవుడ్ దర్శకుడు అట్లీ నిర్మించిన ఈ చిత్రం అక్కడ ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, ఇటీవలే ఓటీటీలో విడుదలైన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తుండటం విశేషం. అలా పాన్ ఇండియా కథానాయకిగా గుర్తింపు పొందిన ఈ బ్యూటీ 32 ఏళ్ల వయసులో పెళ్లి కూడా చేసుకున్నారు.

గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన తన బాయ్ ఫ్రెండ్ ఆంటోనినీ కీర్తి సురేష్ పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కాగా తన వివాహ జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్న కీర్తి సురేష్ హిందీ చిత్రం బేబీ జాన్ తర్వాత మరో కొత్త చిత్రాన్ని అంగీకరించలేదు. అలాంటిది తాజాగా కీర్తి సురేష్ కమ్‌బ్యాక్‌కు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తమిళంలో యువ కథానాయకుడిగా రాణిస్తున్న అశోక్ సెల్వన్‌కు జంటగా నటించడానికి ఈ భామ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ మూవీని ఇంతకుముందు గుడ్ నైట్, లవర్ వంటి సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన మిలియన్ డాలర్ స్టూడియోస్ సంస్థ నిర్మించనున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. కాగా ప్రస్తుతం కీర్తి సురేష్ చేతిలో కన్నె వెడి, రివాల్వర్ రీటా చిత్రాలు ఉన్నాయి.

## నాని నుండి మరో డిఫరెంట్ మూవీ




మూవీ న్యూస్,03 మార్చి (క్రాంతిన్యూస్ ): 'దసరా' నుంచి రూట్ మార్చిన నాని.. మాస్ సినిమాలు చేస్తున్నాడు. ప్రస్తుతం 'హిట్ 3' చేస్తున్నాడు. రీసెంట్ గా నాని పుట్టినరోజు టీజర్ రిలీజ్ చేయగా అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు శ్రీకాంత్ ఓదెలతో తీస్తున్న 'ప్యారడైజ్' గ్లింప్స్ రిలీజ్ చేశారు.

ఈ వీడియో ప్రారంభంలోనే బూతులు కూడా ఉంటాయనే వార్నింగ్ ఇచ్చారు. 'ప్యారడైజ్' ప్రపంచం ఎలా ఉండబోతుందనే చూపించేశారు. వీడియో మొత్తంలో ఆ కాకుల రిఫరెన్సులు గట్టిగాన ఉన్నాయి. ఇది కడుపు మండిన కాకుల కథ.. జమానా జమానా కెల్లి నడిచే శవాల కథ.. అమ్మ రొమ్ములో పాలు లేక రక్తం పెంచి పోసిన ఓ జాతి కథ అంటూ సాగే డైలాగ్ ఆకట్టుకుంది. నాని ఫేస్ చూపించలేదు గానీ పిలకలు వేసుకుని, మెడలో చైన్లతో చేతిలో గన్స్ తో చాలా వైవిధ్యంగా ఉన్నాడు.

ఇందులో నాని తల్లిపాత్రలో సోనాలి కులకర్ణి అనే సీనియర్ నటి కనిపించబోతుంది. ఒకప్పటి సికింద్రాబాద్ బ్యాక్ డ్రాప్ స్టోరీ ఇది. గ్లింప్స్ చూస్తుంటే బహుశా ఇందులో హీరోయిన్ పాత్ర ఉండకపోవచ్చనిపిస్తుంది. అనిరుధ్ మ్యూజిక్ కూడా డిఫరెంట్ గానే ఉంది. 2026 మార్చి 26న మూవీ థియేటర్లలోకి వస్తుందని ప్రకటించారు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com